ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Disircts
సంపుటి - 03 సంచిక -43 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 2 జూన్ 2026

# కడుపు మంటతోనే వైసీపీ కుట్రలు

## : తుని సభలో చంద్రబాబు ఫైర్

**తుని నియోజకవర్గంలో పేదల సేవలో సభ**

**వైసీపీని ఏకిపారేసిన సీఎం చంద్రబాబు**

**సుపరిపాలన చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శలు**

**నంద్యాలలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తేనని ఆరోపణ**

**కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.65,887 కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేశామని వెల్లడి**





**తుని జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**
కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే, ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయిన కడుపు మంటతోనే రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలను ఏకిపారేశారు.

**సుపరిపాలన చూసి ఓర్వలేకే కుతంత్రాలు**

గత ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగించే ప్రయత్నంలోనే ఉందని చంద్రబాబు విమర్శించారు. "సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపి గుండెపోటు డ్రామా ఆడారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి కోడికత్తి, గులకరాయి **మిగతా 2లో...**

# జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు.


**దేశవ్యాప్తంగా 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం**

**ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ద్వైవార్షిక ఎన్నికలు**

**బీహార్, కర్ణాటకలో శాసనమండలి స్థానాలకు కూడా ఎన్నికలు**

**జూన్ 18న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు**

**కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ జారీ**



**న్యూఢిల్లీ జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**
దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 27 రాజ్యసభ స్థానాలు, మూడు రాష్ట్రాల్లోని శాసనమండలి స్థానాల భర్తీకి ఎన్నికల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈ మేరకు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో సోమవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్లు దాఖలు చేయడానికి జూన్ 8 చివరి తేదీ. జూన్ 9న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడాని **మిగతా 2లో...**




# కంప్యూటర్ బేస్డ్ తరహాలో మళ్లీ నీట్-కు సుప్రీం నో !

**నీట్ రీ-టెస్ట్‌ను కంప్యూటర్ విధానంలో నిర్వహించాలన్న పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు**

**జూన్ 21న ఓఎంఆర్ పద్ధతిలోనే పరీక్ష యథాతథంగా జరుగుతుందని స్పష్టం**

**ఈ దశలో మార్పులు చేయడం నిర్వహణాపరంగా కష్టమని కోర్టు వ్యాఖ్య**

**న్యూఢిల్లీ జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రస్తుతమున్న పెన్ను పేపర్ తరహాలో బదులుగా కంప్యూటర్ బేస్డ్ తరహాలో నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించేలా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ను ఆదేశించడానికి సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. ఈ దశలో పరీక్ష నిర్వహణా తీరును మార్చడం వల్ల ఆచరణాత్మక ఇబ్బందులు తలెత్తుతాయని వ్యాఖ్యానించింది. పేపర్ లీకయిందనే ఆరోపణల నేపథ్యంలో మే 3న నిర్వహించిన నీట్-యుజి 2026 పరీక్షను మే 12న దేశవ్యాప్తంగా రద్దు చేశారు. సిబిఐ ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టింది. **మిగతా 2లో...**

# ప్రయోజనాలు పొందుతూ పన్నులు కట్టరా ?

## పన్నుల ఎగవేతదారులపై పవన్ కల్యాణ్ ఉక్కుపాదం..

**డిఫాల్టర్ పరిశ్రమలు, విద్యాసంస్థలే టార్గెట్!**

**గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతంపై పవన్ దృష్టి**

**పరిశ్రమలు, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు ఎందుకు పన్నులు చెల్లించడం లేదని ప్రశ్న**

**పన్ను చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం**



**అమరావతి జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**
గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతం, క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్లను వేగవంతం చేయడంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులను ఎగవేస్తున్న భారీ పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.
పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. **మిగతా 2లో...**


# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

## : టాపర్‌గా శుభమ్ కుమార్, అమ్మాయిల్లో అరోహి దేశ్‌పాండే ఫస్ట్

**జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాలను విడుదల చేసిన ఐఐటీ రూర్కీ**

**మొత్తం 1.8 లక్షల మంది పరీక్ష రాయగా 56,000 మందికి పైగా అర్హత**

**అర్హత సాధించిన వారికి జోసా కౌన్సెలింగ్ ద్వారా ఐఐటీలలో ప్రవేశాలు**



**న్యూఢిల్లీ జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**
దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ ఆశావహులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) రూర్కీ ఈ ఫలితాలను ప్రకటించింది. **మిగతా 2లో...**

# పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు జనసేన సభకు అనుమతి నిరాకరణ**

**పార్కింగ్ సమస్యను కూడా ఓ కారణంగా చూపి కార్యక్రమానికి బ్రేకులు**

**ప్రభుత్వ నిర్ణయం అర్థరహితమంటూ జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం**

**నిత్యం కార్యక్రమాలు జరిగే చోట తమకే ఎందుకు అడ్డంకులని ప్రశ్న**

**కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అనుమతి ఇవ్వలేదని పార్టీ ఆరోపణ**



**హైదరాబాద్ జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణలో పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. **మిగతా 2లో...**

# అమెరికాతో చర్చలకు ఇరాన్ బ్రేక్

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ సైనిక దాడులే ఇందుకు కారణం

**కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఇరాన్ ఆరోపణ**

**పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ బాధ్యత వహించాలని హెచ్చరిక**



# ఏపీకి రండి

## ఎయిర్‌ట్రంక్ సీఈఓ రాబిన్ ఖుదాతో మంత్రి నారా లోకేష్ భేటీ



**విశాఖలో మరో భారీ పెట్టుబడిపై లోకేష్ ఫోకస్**

**విశాఖలో ఫ్యూచర్ క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఆహ్వానం**

**విశాఖను డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి**

**ఇప్పటికే భారత్‌లోకి ప్రవేశించిన ఎయిర్‌ట్రంక్ సంస్థ**

**ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని సీఈఓ హామీ**

**అమరావతి జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. **మిగతా 2లో...**

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# కడుపు మంటతోనే వైసీపీ కుట్రలు

**మొదటిపేజీ తరువాయి**

నాటకాలతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా వారి బుద్ధి మారలేదు" అని మండిపడ్డారు.

ఇటీవల జరిగిన పలు ఘటనలను ప్రస్తావిస్తూ వైసీపీ కుట్రలను ఆయన ఎండగట్టారు. "పరామర్శకు వెళుతూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లో పడేశారు. ఇటీవల కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి మాపై హత్యాయత్నం డ్రామా ఆడారు. అంతకుముందు పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి ప్రమాదంలో చనిపోతే, దాన్ని కూడా మాకు అంటగట్టాలని చూశారు. సీసీకెమెరాలతో ఈ కుట్రలు బట్టబయలయ్యాయి. సాక్షాత్తు తిరుమల కొండపై సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లు పడేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నించారు. కడపలో పెద్ద దస్తగిరిని ఆస్తుల వివాదంలో వైసీపీ వారే హత్య చేసి, టీడీపీపై నెపం మోపజూశారు. చివరికి నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది కూడా వైసీపీ కార్యకర్తే. అందుకే ఆ వార్తను సాక్షి పత్రికలో రాయలేదు. కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి వైసీపీ సన్మానాలు చేసింది. ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న వారి ఆటలు సాగనీయం" అని చంద్రబాబు హెచ్చరించారు.

**విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి**

జూన్ 4వ తేదీ రాష్ట్ర చరిత్రలో విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. "గత పాలనలో ప్రజలు బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ భయం పోయింది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నా, పెన్షన్లను రూ.1,000 పెంచి రూ.4,000 చేశాం. దివ్యాంగులకు రూ.6,000, ఆరోగ్య పెన్షన్లను రూ.10,000, రూ.15,000కు పెంచాం. 2024 జూలై



నుంచి ఇప్పటివరకు రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా కింద అందించాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు," అని చంద్రబాబు వివరించారు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం తప్ప, ప్రజల కష్టాలు తెలియవని, అందుకే ప్రతీ నెలా ఒకటో తేదీన నేరుగా ప్రజల వద్దకే వచ్చి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

**సంక్షేమంతో పాటు ఉపాధి, అభివృద్ధి**

సంక్షేమంతో పాటు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తూనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం. కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. పీఎం సేతు కింద ఏటా 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తాం. కేంద్ర సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పునరుద్ధరించాం. ఎన్నో ఏళ్ల కల అయిన విశాఖ రైల్వే జోన్ కూడా సాకారమైంది" అని ముఖ్యమంత్రి ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువను జూలైలోగా పూర్తి చేసి విశాఖకు నీరందిస్తామని హామీ ఇచ్చారు.

**ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్**

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "పాఠశాలల్లో సంస్కరణలు తెచ్చి నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులపాలు కాకుండా 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' తెస్తున్నాం. 'సంజీవని' పేరుతో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం," అని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ ద్వారా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలబెడతామని, శ్రీకాకుళం, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు.

**దివ్యాంగుడిని ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు**

సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి, పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకే 'పీ4' (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులుగా నిలుస్తున్న 'బంగారు కుటుంబాల'తో ఆయన మాట్లాడారు. అనంతరం, వేదిక వద్దకు వచ్చిన ఓ దివ్యాంగ అభిమానిని ఆప్యాయంగా పలకరించి, అతని భుజంపై చేయి వేసి ఫొటో దిగారు. అతనికి ప్రభుత్వ సహకారం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఏపీకి రండి

**మొదటిపేజీ తరువాయి**

ఇందులో భాగంగా, ప్రపంచవ్యాప్తంగా హైపర్‌స్కేల్ డేటా సెంటర్లను నిర్వహిస్తున్న ప్రఖ్యాత సంస్థ ఎయిర్‌ట్రంక్ సీఈఓ రాబిన్ ఖుదాతో ముంబయిలో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. విశాఖపట్నంలో 'ఎయిర్‌ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్'ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా లోకేష్ విజ్ఞప్తి చేశారు.

ఈ భేటీలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ, "విశాఖపట్నం వేగంగా ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా ఆవిర్భవిస్తోంది. ఇప్పటికే గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీకనెక్స్ వంటి దిగ్గజ సంస్థల ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖ అన్ని విధాలా అనుకూలమైన నగరం. ఇక్కడ 6 గిగావాట్ల డేటా సెంటర్లను నెలకొల్పాలన్నది మా లక్ష్యం. మల్టీ-గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై మేం ప్రత్యేక దృష్టి సారించాం" అని వివరించారు.

భారతదేశంలో మరే ఇతర ప్రాంతంలో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు ఏపీలో అందుబాటులో ఉన్నాయని, డేటా సెంటర్లకు అవసరమైన నిరంతర విద్యుత్ కోసం పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు కూడా సిద్ధంగా ఉన్నాయని లోకేష్ తెలిపారు.

ఎయిర్‌ట్రంక్‌ను ఏపీకి తీసుకురావాలన్న ప్రయత్నాలు గత కొంతకాలంగా జరుగుతున్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా తొలిసారి రాబిన్ ఖుదాతో సమావేశమై ఏపీ దార్శనికతను వివరించారు. ఆ తర్వాత ఎయిర్‌ట్రంక్ బృందం, ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చలు జరిపింది. అయితే, భారత్‌లో కార్యకలాపాలకు ఒక ప్లాట్‌ఫాం ఏర్పాటు చేసుకున్న తర్వాతే విస్తరణపై నిర్ణయం తీసుకుంటామని అప్పట్లో ఎయిర్‌ట్రంక్ తెలిపింది.

ఈ నేపథ్యంలో, ఎయిర్‌ట్రంక్ ఈ ఏడాది ఏప్రిల్‌లో అధికారికంగా భారతదేశంలోకి ప్రవేశించింది. బ్లాక్‌స్టోన్ మద్దతు ఉన్న డేటా సెంటర్ ప్లాట్‌ఫాం 'లుమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రా'ను టేకోవర్ చేసింది. ఈ స్వాధీనంతో ముంబయి, చెన్నై, హైదరాబాద్‌లలో సుమారు 600 మెగావాట్ల సామర్థ్యంతో ప్రాజెక్టులు ఆ సంస్థ చేతికి వచ్చాయి. ఇది ఎయిర్‌ట్రంక్‌కు భారత్‌లో తక్షణ కార్యకలాపాలకు మార్గం సుగమం చేసింది. తమ ఆసియా పసిఫిక్ వ్యూహంలో భారత్‌ను ఒక ప్రధాన వృద్ధి



మార్కెట్‌గా ఆ సంస్థ గుర్తించింది.

ఈ తాజా పరిణామాల నేపథ్యంలో, లోకేష్ మరోసారి రాబిన్ ఖుదాతో భేటీ అయి, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. దీనిపై రాబిన్ ఖుదా స్పందిస్తూ... ఎయిర్‌ట్రంక్ భారత ప్రణాళికలు, లుమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రా ఏకీకరణ, భవిష్యత్ విస్తరణ రోడ్‌మ్యాప్ వంటి అంశాలను చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను నిశితంగా పరిశీలించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ భేటీతో విశాఖలో మరో భారీ పెట్టుబడికి మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి**

ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన శుభమ్ కుమార్ ఆల్ ఇండియా టాపర్‌గా నిలవగా, అమ్మాయిల విభాగంలో అరోహి దేశ్‌పాండే అత్యధిక ర్యాంకును సాధించారు. కామన్ ర్యాంక్ లిస్ట్ (సీఆర్ఎల్)లో శుభమ్ కుమార్ 360 మార్కులకు గాను 330 మార్కులు సాధించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఫలితాల్లో ఐఐటీ ఢిల్లీ జోన్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. శుభమ్ కుమార్ తర్వాత, అదే జోన్‌కు చెందిన కబీర్ చిల్లర్, జతైన్ చాహర్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచి తమ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. ఈసారి దేశవ్యాప్తంగా కోటా కోచింగ్ సెంటర్ల ఖ్యాతి మరోసారి పెరిగింది. శుభమ్ కుమార్ ప్రదర్శనతో కోటా మరోసారి ఐఐటీ-జేఈఈ శిక్షణలో తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది.

**విజయంపై టాపర్, కుటుంబ సభ్యుల స్పందన**

తన విజయంపై శుభమ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. "ఈ ప్రయాణం చాలా సంతృప్తినిచ్చింది. ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించడం చాలా ఉత్సాహంగా, సంతోషంగా ఉంది. భవిష్యత్తులో ఈ పరీక్ష రాసే ఆశావహులందరికీ నేను చెప్పేది ఒక్కటే.. కఠోర శ్రమ, పట్టుదలతో స్థిరంగా చదవాలి," అని మీడియాకు తెలిపారు. శుభమ్ విజయం పట్ల అతని తల్లిదండ్రులు గర్వంగా స్పందించారు. అతని తల్లి కంచన్ మాట్లాడుతూ, "శుభమ్ మొదటి నుంచి చాలా కష్టపడి చదివేవాడు. అతని ప్రిపరేషన్ సమయంలో టీచర్లు ఎంతో సహకరించారు. వాడు జేఈఈ అడ్వాన్స్‌డ్ టాపర్‌గా నిలిచినందుకు మేము గర్వపడుతున్నాం. అతని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది," అని అన్నారు. శుభమ్ తండ్రి కూడా స్పందిస్తూ, "ఇది మాకు చాలా పెద్ద విజయం. ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ కోసం నా కొడుకు చాలా కష్టపడ్డాడు. చదువులో ఎప్పుడూ అంకితభావంతో, శ్రద్ధగా ఉండేవాడు," అని తన ఆనందాన్ని పంచుకున్నారు.

**పరీక్ష గణాంకాలు, తదుపరి ప్రక్రియ**

అధికారిక డేటా ప్రకారం, జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 కోసం 1,87,389 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, మే 17న జరిగిన రెండు పేపర్లకు 1,79,694 మంది హాజరయ్యారు. వీరిలో 56,880 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. అర్హత పొందిన వారిలో 10,107 మంది అమ్మాయిలు ఉన్నారు. ఈ పరీక్ష దేశవ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో ఒకే రోజు రెండు సెషన్లలో జరిగింది. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పేపర్ 2 నిర్వహించారు.

అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక జేఈఈ అడ్వాన్స్‌డ్ పోర్టల్‌లో చూసుకోవచ్చు. తమ రిజిస్ట్రేషన్ లేదా రోల్ నంబర్, పుట్టిన తేదీ, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ఉపయోగించి లాగిన్ అయి స్కోర్‌కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. అడ్మిషన్, కౌన్సెలింగ్ ప్రక్రియలో స్కోర్‌కార్డ్ ప్రింటెడ్ కాపీ అవసరం కాబట్టి, దానిని భద్రపరుచుకోవాలని సలహా ఇచ్చారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఇప్పుడు జాయింట్ సీట్ అలోకేషన్ అథారిటీ (జోసా) నిర్వహించే కౌన్సెలింగ్, సీట్ల కేటాయింపు ప్రక్రియలో పాల్గొంటారు. ఈ స్కోర్ ఆధారంగా ఐఐటీ బాంబే, ఢిల్లీ, మద్రాస్, కాన్పూర్, ఖరగ్‌పూర్, రూర్కీ, గౌహతి వంటి దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీలలో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశం లభిస్తుంది. అర్హత సాధించని విద్యార్థులు నిరాశ చెందకుండా ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ఇతర ప్రముఖ ప్రభుత్వ ఇంజినీరింగ్ సంస్థలలో ప్రవేశాలకు ప్రయత్నించవచ్చు.

# సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం

**న్యూఢిల్లీ జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**

సర్వోన్నత న్యాయస్థానానికి ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలంటూ కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం సోమవారం ఆమోదముద్ర వేసింది. ఈ నియామకాలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(2) ప్రకారం ఈ నియామకాలు జరిగాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మే 22, 27 తేదీల్లో జరిగిన సమావేశాల్లో సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఐదుగురి పేర్లను పదోన్నతి కోసం కేంద్రానికి సిఫార్సు చేసింది.

కొత్తగా నియమితులైన వారిలో పంజాబ్, హరియాణా హైకోర్టు చీఫ్ జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా, జమ్మూకశ్మీర్, లడఖ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. వీరితో పాటు సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ వి. మోహనను కూడా నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించారు.

దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచిన విషయం తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కాకుండా న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచుతూ రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో తాజా నియామకాలకు ప్రాధాన్యత ఏర్పడింది. కొత్తగా నియమితులైన న్యాయమూర్తులు వివిధ హైకోర్టులలో విశేష అనుభవం ఉంది. జస్టిస్ నాగు 2011 నుంచి జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ సచ్‌దేవా, జస్టిస్ పల్లి 2013 నుంచి న్యాయమూర్తులుగా సేవలందిస్తున్నారు. సీనియర్ అడ్వకేట్ మోహన సుప్రీంకోర్టులో రాజ్యాంగ, సివిల్, సర్వీస్ సంబంధిత కేసుల వాదనలో నిపుణురాలిగా పేరుగాంచారు.

# జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి**

జూన్ 11 వరకు గడువు ఉంటుంది. జూన్ 18న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటక, మిజోరాం రాష్ట్రాల్లో మొత్తం 24 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. వీటితో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో ఒక్కో రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు.

ఇక శాసనమండలి ఎన్నికల విషయానికొస్తే, బీహార్‌లో 9, కర్ణాటకలో 7 స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. అలాగే బీహార్‌లో నితీశ్ కుమార్ రాజీనామాతో ఖాళీ అయిన ఒక ఎమ్మెల్సీ స్థానానికి కూడా ఉప ఎన్నిక జరగనుంది.

# ప్రయోజనాలు పొందుతూ పన్నులు కట్టరా ?

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా ఈ రంగాల నుంచి పేరుకుపోయిన పన్ను బకాయిలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య పౌరులు తమ పన్నులను క్రమబద్ధంగా చెల్లిస్తున్నప్పుడు.. పెద్ద పెద్ద పరిశ్రమలు, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు తమ బాధ్యతలను ఎందుకు విస్మరిస్తున్నాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. "సాధారణ ప్రజలు ఎంతో నిజాయతీగా పన్నులు కడుతున్నారు. మరి పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థలు పంచాయతీలకు చెల్లింపులు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నాయి? ఎందుకు ఎగవేస్తున్నాయి?" అని పవన్ నిలదీశారు.

పన్నుల రికవరీ ప్రక్రియలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని ఉపముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. సదరు సంస్థల నుంచి పెండింగ్‌లో ఉన్న అన్ని పన్నులను పూర్తిగా రికవరీ చేయడానికి కఠినమైన విధానాన్ని అవలంబించాలని అధికారులను ఆదేశించారు. వసూళ్ల ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించని డిఫాల్టర్ పరిశ్రమలు, విద్యాసంస్థలపై తక్షణమే అవసరమైన చట్టపరమైన చర్యలను ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేశారు.

# కంప్యూటర్ బేస్డ్ తరహాలో మళ్లీ నీట్-కు సుప్రీం నో !

**మొదటిపేజీ తరువాయి**

జూన్ 21న తాజా విచారణ జరగాల్సి వుంది. పిటిషనర్ అభ్యర్ధనను జస్టిస్ పి.ఎస్.నరసింహా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన బెంచ్ తిరస్కరించింది. జులై వరకు ఈ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఆర్‌జెడి ఎంఎల్ఏ సుధాకర్ సింగ్ వేసిన పిటిషన్‌పై బెంచ్ విచారించింది. సిబిటి తరహాలో పరీక్ష నిర్వహిస్తే పేపర్ లీక్ అయ్యే సమస్య తలెత్తదని పిటిషనర్ వాదించారు. ఇంత తక్కువ కాల వ్యవధిలో పరీక్షను మళ్లీ నిర్వహించడంలో వుండే ఇబ్బందులను ప్రస్తావిస్తూ, వారికి వుండే ఒత్తిడిని దృష్టిలో పెట్టుకుని సిబిటి లాంటి అంశాలను తోసిపుచ్చినట్లు బెంచ్ తెలిపింది. పేపర్ లీకయినప్పటికీ మళ్లీ పెన్ను పేపర్ తరహాలోనే పరీక్ష నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారా అని పిటిషనర్ తరపు న్యాయవాది ప్రశ్నించగా, పరీక్షల నిర్వహణా అధికారులు ఎదుర్కొనే రవాణా పరమైన ఇబ్బందులను కూడా బెంచ్ ప్రస్తావించింది. అయినా పిటిషనర్ పట్టుబడుతుండడంతో తక్షణమే ఈ అంశాన్ని విచారించలేమని కోర్టు తెలిపింది. కోర్టు పాక్షిక పని దినాలు ముగిసిన తర్వాత దీనిని విచారణకు పెట్టాలంటూ ఆదేశాలు జారీ చేసింది. సెలవుల తర్వాత విచారిద్దామని బెంచ్ తెలిపింది. ఎన్‌టిఏ పనితీరులో, పోటీ పరీక్షల నిర్వహణలో విస్తృత సంస్కరణలు తీసుకురావాలని కోరుతూ దాఖలై, పెండింగ్‌లో వున్న పలు పిటిషన్లతో ఈ పిటిషన్‌ను కూడా కలిపారు.

# పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ చర్య పూర్తిగా అర్థరహితమని, రాజకీయ దురుద్దేశంతోనే తమ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని పార్టీ వర్గాలు ఆరోపించాయి. వివరాల్లోకి వెళితే, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ - జనసేన సాధక్ సమ్మేళనం' పేరిట ఓ ఇండోర్ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2000 మంది పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో ఈ సమావేశం తలపెట్టారు. రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం వంటి అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అయితే, పార్కింగ్ సమస్యను కారణంగా చూపుతూ ప్రభుత్వం ఈ సభకు అనుమతి నిరాకరించింది. ఈ నిర్ణయాన్ని జనసేన తీవ్రంగా తప్పుబట్టింది. నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ సమావేశాలు జరిగే సంధ్య కన్వెన్షన్‌లో, కేవలం తమ కార్యక్రమానికే పార్కింగ్ సమస్యను కారణంగా చూపడం సహేతుకం కాదని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల వివాదం ముగిసిపోయిన అధ్యాయమని, ఆయనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారని జనసేన గుర్తుచేసింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఉండబోవని స్వయంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారని వెల్లడించింది. అయినప్పటికీ, ఆ వ్యవహారాన్ని సాకుగా చూపి సభను అడ్డుకోవడం సరికాదని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

# అమెరికాతో చర్చలకు ఇరాన్ బ్రేక్

**న్యూఢిల్లీ జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ సైనిక దాడులను తీవ్రతరం చేయడంతో, అమెరికాతో జరుపుతున్న చర్చలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో ప్రాథమిక ఒప్పందం కోసం ఇరు దేశాల మధ్య మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న సందేశాల మార్పిడికి బ్రేక్ వేసింది. ఈ విషయాన్ని ఇరాన్‌కు చెందిన తస్నిమ్ వార్తా సంస్థ తన కథనంలో వెల్లడించింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ నేరాలు కొనసాగిస్తుండటమే తమ నిర్ణయానికి కారణమని ఇరాన్ స్పష్టం చేసింది. "కాల్పుల విరమణకు లెబనాన్‌పై దాడులు చేయకూడదన్నది కూడా ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ లెబనాన్‌తో సహా అన్ని అంశాల్లోనూ ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించారు. అందుకే మధ్యవర్తిత్వం ద్వారా జరుగుతున్న చర్చలను, సందేశాల మార్పిడిని ఇరాన్ చర్చల బృందం నిలిపివేస్తుంది" అని తస్నిమ్ నివేదిక పేర్కొంది. ఈ పరిణామంపై అంతకుముందు ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చీ, పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ తీవ్రంగా స్పందించారు. ఇజ్రాయెల్ దాడులకు తగిన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అమెరికాతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌తో సహా అన్ని ప్రాంతాలకు వర్తిస్తుందని, ఏ ఒక్కచోట ఉల్లంఘన జరిగినా, అది అన్నిచోట్లా జరిగినట్టేనని వ్యాఖ్యానించారు. దీని పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ బాధ్యత వహించాలని అరాఘ్చీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

అమెరికాతో చర్చల్లో దేశ ప్రతినిధిగా ఉన్న ఘలీబాఫ్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా దిగ్బంధనం విధించడం, లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు చేయడం ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. ప్రతి చర్యకు మూల్యం చెల్లించుకోవాల్సిందేనని ఆయన హెచ్చరించారు.

# డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అక్రమాల్లేవు.. అంతా పారదర్శకమే : స్పష్టం చేసిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రంలో నిర్వహించిన మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల ప్రక్రియపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం సుదీర్ఘ వివరణ ఇచ్చింది. ఈ నియామక ప్రక్రియ గతంలో ఎన్నడూ లేనంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, ఎటువంటి అవకతవకలకు తావులేకుండా జరిగిందని క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ స్పష్టం చేశారు. సోమవారం నాడు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కొన్ని పత్రికలు, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత 2017లో తొలిసారిగా క్రీడా విధానాన్ని తీసుకొచ్చామని, అది 2022 వరకు అమల్లో ఉందని అజయ్ జైన్ తెలిపారు. ఆ తర్వాత రెండేళ్లు పాలసీ లేకపోవడంతో, కొత్త ప్రభుత్వం డిసెంబర్ 2024లో జీవో 18 ద్వారా నూతన క్రీడా విధానాన్ని అమల్లోకి తెచ్చిందని వివరించారు. ఈ విధానంలో క్రీడలను ప్రోత్సహించడం, పారా-స్పోర్ట్స్ అథ్లెట్లకు గుర్తింపు, మహిళలు, వెటరన్లకు ప్రాధాన్యత వంటి అంశాలు చేర్చామన్నారు. ముఖ్యంగా, ఉద్యోగాల్లో క్రీడాకారులకు ఉన్న 2 శాతం రిజర్వేషన్‌ను 3 శాతం హారిజాంటల్ రిజర్వేషన్‌గా పెంచినట్లు గుర్తుచేశారు. ఈ రిజర్వేషన్లు కేవలం ఉద్యోగాలకే కాకుండా, ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలకు కూడా వర్తిస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పర్సనల్, పబ్లిక్ రిలేషన్స్ అండ్ పెన్షన్స్ మంత్రిత్వ శాఖ 2024 మార్చి 4న జారీ చేసిన మెమోరాండం ఆధారంగా 65 క్రీడాంశాలను గుర్తించి, వాటిని కేటగిరీ 'ఏ', 'బీ'లుగా విభజించినట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో 96 ప్రాధాన్యతాంశాలను నిర్దేశించామని, ఒలింపిక్స్‌లో పతకం సాధించిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని, ఆ తర్వాత ఏషియన్ గేమ్స్, వరల్డ్ కప్, కామన్వెల్త్, జాతీయ క్రీడల నుంచి రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ వరకు ప్రాధాన్యతలు ఉంటాయని వివరించారు.

# పేదల సంక్షేమానికి తూట్లు పాలకుల ప్రచారానికికోట్లు

## కరవది సుబ్బారావు.



**రైల్వేకోడూరు జూన్1 రిపబ్లిక్ న్యూస్.**
పేదల సంక్షేమానికి తూట్లు పొడిచి పాలకుల ప్రచారానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తారా అని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. కోడూరు పట్టణంలో దళిత హక్కుల పోరాట సమితి రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రథమ మహాసభ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. టోల్ గేట్ సర్కిల్ నందు నీలి జెండా ను కరువది సుబ్బారావు ఆవిష్కరించారు .అనంతరం ఎర్రచందనం పార్క్ లో ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతల పూరి నాగమ్మ అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది ఈ సభకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య స్వాగతం పలికారు.. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు కొట్టి ప్రచార ఆర్భాటాలకు కోట్లాది రూపాయలు హెచ్చించటం ఎంతవరకు సమంజసమన్నారు.

పిఠాపురంలో కరెంట్ షాక్ తో దళిత బిడ్డ మరణించి తే కనీసం పవన్ కళ్యాణ్ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రజాస్వామ్య హోదాలో ఉంటూ దళితుల ఓట్లు మా కొద్దు అని బహిరంగంగా మాట్లాడితే ఇది తప్పు అని ముఖ్య మంత్రి సైతం హెచ్చరించక పోగా చోద్యం చూస్తూ ఒకవైపు దళిత గిరిజనులపై దాడులు చేస్తూ మరోవైపు ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. దేశం లో మతోన్మాద భావజాలంతో మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఇలాంటి చర్యలు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్షత మరింత పెరిగి కుల కొట్లాటల కు దారి తీస్తుందని అన్నారు. 78 సంవత్సరాల భారత దేశంలో ఇంకను దళితులకు 2 ఎకరాల సాగు భూమిని ఇవ్వలేని పాలకులు దళితులను ఉద్ధరిస్తామని చెప్పడం హాస్యాస్పదం గా ఉందన్నారు. దళిత గిరిజనుల కోసం ఏర్పాటు చేసుకొన్న ఎస్ సి ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కూడా ఆ వర్గాల కోసం ఖర్చు చేయకపోవడం వల్లనే ఇంకను దళితులకు శ్మశాన వాటికలు లేక, స్మశాన వాటికలో సౌకర్యాలు లేక దళితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న అధికారులు మాత్రం ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తూ దళితులకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు దళితుల హక్కుల కోసం అంబేద్కర్ సూక్తిని గుర్తు చేస్తూ పోరాడి సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ జిల్లాలో దళిత, గిరిజన భూములను అగ్రవర్ణాలు కబ్జా చేస్తుంటే ప్రభుత్వం గానీ, అధికారులు గానీ పట్టించుకున్న పాపానపోలేదు. గత వారం రోజుల క్రితం పెనుగలూరు మండలం ఎగువపల్లి దళితవాడకు చెందిన కొందరు పేదలు గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వ బంజరు భూమిలో గుడిసెలు వేసుకుని మేకలు, గొర్రెలు, పశు వులు,మేపుకుంటూ జీవనం సాగిస్తుంటే వారి గుడిసెలు తోసి దళితులను తరిమి ఆ భూమిని భారీ యంత్రాలతో చదును చేసి ఆక్రమించుకుంటే దళితులు మండల తాసిల్దార్ కు సమాచారాన్ని చేరవేసిన స్పందన లేదు, ఒకే కుటుంబంలో పెళ్లయి ఇద్దరు ముగ్గరు ఇరుకు గదుల్లో సంసారం చేస్తుంటే ప్రభుత్వ బంజర భూమిని పేదలకు పంచక బడా బాబులు ఆక్రమించుకొని చదును చేసుకుంటుంటే అధికారుల నుంచి ఇటువంటి పొందడం లేదు,జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన ఇంతవరకు ఆ భూమి వైపు రెవెన్యూ అధికారులు తొంగిచూడకపోవడంఅధికారులకు చీమకుట్టినట్లయినా లేదు, పార్లమెంట్ నూతన భవన ప్రారంభానికి రాష్ట్రపతి నీ ఆహ్వానించక పోవడం దారుణమైన అవమానం కాదా. మొదట నుంచి గ్రామాల్లో కుల వివక్షత పాతుకు పోయి నేటికి అనేక ప్రాంతాల్లో రెండు గ్లాసుల విధానం అమలు జరగడం మంచిది కాదని హెచ్చరించారు.

డి హెచ్ పి ఎస్ జిల్లా ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ దగా పడ్డ దళితుల అభ్యున్నతికి అంబేద్కర్ అందించిన రాజ్యంగాన్ని ఘనంగా కొనియాడుతూ పేదల ఈతి బాధలను వర్ణించుతూ ఆగదు ఆగదు ఈ ఆకలి పోరు ఆగదు అంటూ విప్లవ గేయాల తో సభను ఉత్సాహ పరిచారు. ఎర్ర జెండా పోరాట స్ఫూర్తితో దళిత హక్కుల పోరాట





సమితి జిల్లా లో గ్రామాలలో ఉన్నటువంటి సమస్యల పైన పోరాటం చేయాలనీ సూచించారు.

ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు నాగభూషణం, అధ్యక్షులు డా. ఆర్. బలరామ్, ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.తులసి రాజన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దార్ల రాజశేఖర్. పెనగలూరు మండల పార్టీ కార్యదర్శి
గానిగి పెంట ఆదినారాయణ. దార్ల సుధాకర్. లక్ష్మీనారాయణ. మహిళా సమైక్య జిల్లా నాయకురాలు సి.రత్నమ్మ, మాల మహానాడు నాయకురాలు వెంకటేశ్వరమ్మ, సరోజనమ్మ, నాయకులు దార్ల నాగేశ్వరరావు, కటారి గోపాల్, మోడీ శివయ్య, వై.రవీంద్ర, నాగరాజు, శివశంకర్, ఓబులేష్, నరసింహులు, సిద్ధారపు రవి, సింగమాల గంగాధరం, అర్చన. వెంకటరమణ. సరోజిని అమ్మ గంగాపూర్ తేజ్ కుమార్. దళితులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కా వరలక్ష్మి చేతుల మీదుగా క్రీడాకారులకు సాఫ్ట్ బాల్ కిట్ల పంపిణీ.







**రైల్వే కోడూరు జూన్1 రిపబ్లిక్ న్యూస్.**
సాఫ్ట్ బాల్ క్రీడాకారులకు ఆల్ఫా మెరైన్ అధినేత డి.సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో కూడా చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపా పానంద రెడ్డి సతీమణి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకురాలు ముక్కా వరలక్ష్మి చేతులమీదుగా విద్యార్థులకు సాఫ్ట్ బాల్ కిట్లను ఆమె పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం ఓబులువారిపల్లి మండలం ముక్కవారిపల్లి లో పంపిణీ చేయడం జరిగినది,క్రీడలకు, క్రీడాకారులకు, ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలియజేశారు. ఆల్ఫా మెరైన్ అధినేత డి సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తరపున సాఫ్ట్బాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, కష్టపడి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి లలో రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని, అలాగే క్రీడాకారులకు ఎల్లప్పుడూ క్రీడా సామాగ్రిని స్పాన్సర్ చేస్తున్న దాత సుధాకర్ యాదవ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి క్రీడాకారుడు కష్టపడి సాధన చేసి క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, క్రీడలు ఆడడం వలన క్రీడా స్ఫూర్తితో భవిష్యత్తును ముందుకు తీసుకు వెళ్ళొచ్చని ఆమె తెలియజేశారు. అనంతరం దాత సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మీ భవిష్యత్తుకు దారి చూపుతాయని,ఆధారంగా ఉంటాయని అలాగే మిమ్మల్ని ఆరోగ్యవంతులుగా ఉండడానికి సహాయపడతాయని, చదువులో చురుకుదనం చూపుతాయని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ రామసుబ్బారెడ్డి, మరియు అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరువు జిల్లా రైతులను ఆదుకోవాలి

**90 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించాలి**

**పూచీకత్తు లేకుండా రూ.5 లక్షల పంట రుణాలు ఇవ్వాలి**

**రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్**

**కలెక్టరేట్ ఎదుట ఏపీ రైతు సంఘం ధర్నా**




**అనంతపురం కలెక్టరేట్, జూన్ 01,(రిపబ్లిక్ న్యూస్):**
కరువు జిల్లా అయిన అనంతపురం రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, అన్ని రకాల విత్తనాలను 90 శాతం సబ్సిడీతో సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం అనంతపురం కలెక్టరేట్ ఎదుట రైతులతో కలిసి సంఘం ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప యాదవ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా కేంద్రాల్లో ఇప్పటికీ విత్తనాలు అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. ముందస్తు వర్షాలతో రైతులు సాగుకు సిద్ధమైనప్పటికీ విత్తనాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

విత్తన ఏజెన్సీలకు ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వల్లే సరఫరా నిలిచిపోయిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే జోక్యం చేసుకుని వారం రోజుల్లోగా విత్తనాల పంపిణీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు తమ భూములను బీడుగా ఉంచాల్సిన పరిస్థితి వస్తుందని, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కరువు ప్రభావిత అనంతపురం జిల్లాలో అన్ని రకాల విత్తనాలను 90 శాతం సబ్సిడీతో అందించాలని, పెరిగిన ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలను తగ్గించాలని, అవసరమైన మేరకు నిల్వలు సిద్ధంగా ఉంచాలని కోరారు. వ్యవసాయ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో " స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ "ను పెంచి ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.5 లక్షల వరకు పంట రుణాలు అందించేలా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన దానిమ్మ రైతులకు ఎకరాకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం రైతు సంఘం నాయకులు కలెక్టరేట్లో డి ఆర్ వో మలోల కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి.



నారాయణస్వామి, పెద్దవడుగూరు వెంకటరాముడు, సెట్టూరు నరసింహులు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు వి.టి. రామాంజనేయులు, కార్యదర్శి సనప రామకృష్ణ, నాయకులు ఎం.రమేష్, ఓబి రెడ్డి, గోగుల నరేష్, దుర్గాప్రసాద్, మధు, వెంకట్రాముడు, నాగేష్, గోపాలు, రామాంజనేయులు, శ్రీకాంత్, బండి వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఫుట్బాల్ జట్టుకు హేమంత్ ఎంపిక.



**గుత్తి జూన్ 01 రిపబ్లిక్ న్యూస్**
గుత్తి మండలం చెట్నేపల్లి గ్రామానికి చెందిన గద్దల రమణ కుమారుడు గద్దల హేమంత్. ఆర్డిటి ఫుట్బాల్ అసోసియేషన్ ద్వారా విజయవాడలో జరిగే అండర్ 21 జాతీయ ఫుట్బాల్ సెలక్షన్ కు గద్దల హేమంత్ ఎంపికైనట్లు శాప్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్) సోమవారం వెల్లడించింది.

హేమంత్ కు చిన్ననాటి నుండే క్రీడల పట్ల ఆసక్తి ఉండడం వల్ల ఫుట్బాల్ ఆటలో ఆర్ డి టి ఫుట్బాల్ అసోసియేషన్ లో సభ్యత్వం పొందాడు. తద్వారా మదనపల్లి లో విన్నర్స్ ట్రోఫీ, రేణిగుంటలో రన్నర్ ట్రోఫీ, పత్తికొండలో రన్నర్ ట్రోఫీ, కడపలో రన్నర్ ట్రోఫీ, సౌత్ జోన్ యూనివర్సిటీకి , కర్ణాటక యునైటెడ్ ఎఫ్ సి వైట్ ఫీల్డ్ క్లబ్ కి మరియు విశాఖపట్నం స్టేట్ సెలక్షన్ టీంకు ఎంపిక కావడం జరిగింది. ప్రస్తుతం హేమంత్ తిరుపతిలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ లో బీటెక్ చదువుతూ జాతీయస్థాయి ఫుట్బాల్ జట్టు కు ఎంపికైనందుకు హేమంత్ తల్లితండ్రులు ఆనంద పరవశం చెందారు. తన గ్రామానికి మంచి పేరు గుర్తింపుని తీసుకొచ్చినందుకు హేమంత్ ని వారి తల్లిదండ్రులని గ్రామస్తులు అభినందించారు.

# పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**బెల్డోన్ సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ పురుషోత్తం**





**చిప్పగిరి, జూన్, 1,( రిపబ్లిక్ న్యూస్)** పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అని బెల్డోన సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం తెలిపారు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కార్యక్రమం సోమవారం కుందన గుర్తి, చిప్పగిరి నందు పంపిణీ చేయడం జరిగింది , సొసైటీ చైర్మన్, మండల కన్వీనర్, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు, ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకే పంపిణీ చేయడం జరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, నిరుపేదలకు నిరాశ్రయుల కు ఆర్థిక భరోసా చేకూరుతుందని, ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి వైపు నడుస్తుందని వైకుంఠం జ్యోతి అంటే అభివృద్ధి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, దేవక్క గారి జయన్న , బోగేస్ స్వామి, జనార్దన్ స్వామి ,లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# నేమకల్ గ్రామంలో సలాం మృతి పట్ల ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి సంతాపం



**చిప్పగిరి ,జూన్ ,01,( రిపబ్లిక్ న్యూస్)**



ఆలూరు నియోజకవర్గం,చిప్పగిరి మండలం నేమకల్ గ్రామానికి చెందిన నగరడోన బడేసాబ్ తనయుడు నగరడోన సలాం అనారోగ్యంతో మృతి చెందడం పట్ల ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ విషాదకర విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి నేమకల్ గ్రామానికి చేరుకుని సలాం భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో తాను భాగస్వామినని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్టకాలంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు.

సలాం మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్న ఎమ్మెల్యే, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీఆర్ అభిమానులు పాల్గొని సలాం కి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# మృతుంజేశ్వర స్వామి టికెట్ల విషయంలో రగడ



**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 01 రిపబ్లిక్ న్యూస్**
స్థానిక శ్రీ అభీష్టత మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న సేవా టికెట్ల విషయంలో రగడ నెలకొని ఉంది ఈ మేరకు సోమవారం చిలికి చిలికి గాలివానలా తయారైంది దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆలయ అర్చకుల మధ్య సేవా టికెట్ల విషయంలో సందిగ్ధత నెలకొని ఉంది ఆలయం దేవాదాయ శాఖ ఆధీనంలోకి వచ్చినప్పటి నుంచి 2025 వరకు ఆలయంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు టికెట్లు విషయంలో అర్చకులు అనుభవిస్తున్నారని అయితే దేవాదాయ శాఖ అధికారులు సేవ టికెట్లు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారని గ్రూప్ టెంపుల్స్ అధికారి రమణ తెలిపారు కాగా ఇప్పటికీ దేవస్థానం అర్చకులు భక్తుల నుంచి వివిధ సేవా టికెట్లకు సంబంధించిన రుసుమును నేరుగా వారి యొక్క ఫోన్ పే కు మల్లించుకుంటున్నారని ఆయన ఆరోపించారు ఈ విధంగా చేయడం వల్ల దేవస్థానం నగదును ఎండోమెంట్కు నష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు అయితే తమకు జమీందారులు ఇచ్చిన ఇనాం భూమి 70 ఎకరాలు ఇప్పించాలని పలుమార్లు అధికారులకు విన్నవించామని జీవనోపాధితో కూడిన జీతం ఏర్పాటు చేసిన తర్వాత సేవా టిక్కెట్లు దేవాదాయ శాఖ అధికారులు తీసుకోవచ్చునని అర్చకులు మహేష్ స్వామి అన్నారు ఈ మేరకు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఆయన వివరించారు ఏది ఏమైనప్పటికీ ఆలయంలో జరుగుతున్న సేవా టికెట్ల విషయంలో భక్తుల మనోభావాలు తీయకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు

# ఆళ్లగడ్డ గ్రీవెన్స్‌లపై ప్రత్యేక దృష్టి...

## పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారానికి శ్రద్ధ తీసుకోండి




**ప్రజా వినతుల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలి**

**ప్రతి అర్జీకి ఎండార్స్‌మెంట్ తప్పనిసరి... అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన వినతులకు తక్షణ చర్యలు చేపట్టాలి**

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులు 324:జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**






**నంద్యాల బ్యూరో, జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజల నుండి స్వీకరించిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, జాప్యానికి తావులేకుండా తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ రామునాయక్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలో నిర్వహించిన మూడు విడతల ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాల్లో మొత్తం 1,508 ఫిర్యాదులు అందాయని తెలిపారు. వీటిలో 458 ఫిర్యాదులను పరిష్కరించగా, వెయ్యికి పైగా వినతులు ఇంకా పరిష్కారం కోసం పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పాఠశాలల సమీపంలో రహదారి భద్రతకు సంబంధించి అందిన రెండు ఫిర్యాదులపై స్పందిస్తూ, ఆయా ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆర్ & బి శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వాటిని నిర్మించాలని సూచించారు. డ్రైనేజీ సమస్యకు సంబంధించిన ఫిర్యాదుపై ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసి పంపించిన నేపథ్యంలో, సంబంధిత పత్రాలను జతచేసి సమగ్ర ఎండార్స్‌మెంట్ జారీ చేయాలని ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల విషయంలో పిటిషనర్లను ప్రత్యక్షంగా పిలిపించి, చేపట్టిన చర్యల వివరాలను ఎండార్స్‌మెంట్‌లు, ఫొటోగ్రాఫ్‌లతో సహా అందించాలని సూచించారు. సంబంధిత ఏఈలు పిటిషనర్లను సమన్వయం చేసి తీసుకురావాలని, మంగళవారం సాయంత్రంలోపు అన్ని ఎండార్స్‌మెంట్‌లు సిద్ధంగా ఉంచాలని 36 శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు. వాటర్ రిసోర్సెస్, హౌసింగ్, వ్యవసాయం, ఏపీఎస్‌పీడీసీఎల్ తదితర శాఖలకు సంబంధించిన అనుమతులు, ఫైళ్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ శాఖపై ప్రత్యేక దృష్టి**

ఇతర శాఖలతో పోలిస్తే రెవెన్యూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ పరిధిలో 387, సర్వే శాఖ పరిధిలో 150 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటికి సంబంధించిన ఎండార్స్‌మెంట్‌లను రెండు రోజుల్లో పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆళ్లగడ్డలో అందిస్తున్న ఎండార్స్‌మెంట్‌ల వివరాలను గూగుల్ స్ప్రెడ్‌షీట్ ద్వారా నమోదు చేసి, ఎంతమందికి సేవలు అందించామనే అంశంపై స్పష్టత ఇవ్వాలని జిల్లా అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో హెచ్ఓడీలు స్వయంగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రీఓపెన్ అయిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారానికి గడువు పొడిగించే వెసులుబాటును పూర్తిగా తొలగించినట్లు స్పష్టం చేశారు. నిర్దేశిత కాలపరిమితిలోనే సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 179 అర్జీల స్వీకరణ**

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 179 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 5, అడంగల్ సవరణలకు సంబంధించినవి 16, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 27, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 35, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 47, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 42, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 7గా ఉన్నాయని కలెక్టర్ వివరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1)నంద్యాల రూరల్ మండలం కానాల గ్రామానికి చెందిన ఎం. లక్ష్మి పుల్లయ్య తన పేరుపై ఉన్న సర్వే నంబర్లు 1118, 1032లోని భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణించి నిషేధిత జాబితాలో చేర్చారని, ఆ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి అడంగల్, ఆర్ఓఆర్-1బి రికార్డుల్లో నమోదు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

2)నందికొట్కూరు మండలం పారుమంచల గ్రామానికి చెందిన ఎస్. మూర్తుజావలి తనకు ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించినప్పటికీ స్థలాన్ని చూపించలేదని పేర్కొంటూ, సంబంధిత అధికారుల ద్వారా స్థలాన్ని గుర్తించి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

3)ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన ఎస్. అబ్దుల్ రసూల్ గ్రామ ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా కొత్త బోరు ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు

# చిన్న వర్షానికే లీకైన అనంత రైల్వే స్టేషన్ సీలింగ్

## నాణ్యతా లోపాలపై విచారణ జరపాలి -సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, ఐఎఫ్‌టీయూ డిమాండ్








**అనంతపురం ప్రతినిధి, జూన్ 01,(రిపబ్లిక్ న్యూస్ ):** అనంతపురం రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల్లో నాణ్యతా లోపాల వల్ల చిన్న పాటి వర్షానికే రైల్వే స్టేషన్ సీలింగ్ లీకైనట్లు సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, ఐఎఫ్‌టీయూ నాయకులు ఆరోపించారు. సోమవారం స్టేషన్ నూతన ప్రధాన ద్వారం నిర్మాణ పనులను వారు పరిశీలించారు.

**నిర్మాణాల్లో భారీ స్థాయిలో ఫైబర్ షీట్ల వినియోగం**

ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన, ఐఎఫ్‌టీయూ నగర అధ్యక్షుడు దావీదు మాట్లాడుతూ కోట్లాది రూపాయల ప్రజా ధనంతో చేపడుతున్న ఆధునీకరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని విమర్శించారు. ఇటీవల కురిసిన స్వల్ప వర్షాలకే కొత్తగా నిర్మించిన సీలింగ్ భాగాల్లో వర్షపు నీరు లీక్ కావడం నిర్మాణ పనుల నాణ్యతపై పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.ప్రధాన ద్వారం వద్ద చేపట్టిన నిర్మాణాల్లో భారీ స్థాయిలో ఫైబర్ షీట్ల వినియోగం కనిపిస్తోందని, శాశ్వత నిర్మాణాలకు బదులుగా తాత్కాలికంగా పనులను చేపట్టడం ద్వారా ప్రజా ధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అందులో భాగంగా ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన చోట అలంకరణలకే పరిమితమవుతున్నారని పేర్కొన్నారు.

ప్రజల అవసరాల కంటే కాంట్రాక్టర్ల లాభాలకే ప్రాధాన్యత ఇస్తున్న విధానాల వల్లే ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని నాయకులు విమర్శించారు. రైల్వే వంటి కీలక ప్రజా రంగ వ్యవస్థల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపిస్తున్నాయన్నారు.

**పన్నుల డబ్బుతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత**

అనంతపురం రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులపై స్వతంత్ర సాంకేతిక నిపుణులతో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడ చేయాలని వారు డిమాండ్ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్మాణ లోపాలను వెంటనే సరిదిద్ది భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల పన్నుల డబ్బుతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యత, పారదర్శకత ఉండాల్సిందేనని, లేకపోతే ప్రజా ఆందోళనలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకుడు బాలకృష్ణ, ఐఎఫ్‌టీయూ నాయకులు ఈశ్వరయ్య, రామాంజినేయులు, ప్రసాద్, రామచంద్ర, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారస్తులకు జిల్లా కలెక్టరు న్యాయం చేయాలి

## నగర అధ్యక్షుడు యం.యం.డి. ఇమామ్ డిమాండ్



**అనంతపురం కలెక్టరేట్, జూన్ 01,(రిపబ్లిక్ న్యూస్):** చిరు వ్యాపారస్తులకు జిల్లా కలెక్టరు న్యాయం చేయాలని నగర అధ్యక్షుడు యం.యం.డి. ఇమామ్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డి ఆర్ ఓ మలోలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంతపురం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు యం.యం.డి. ఇమామ్ మాట్లాడుతూ

నగర అభివృద్ధిలో భాగంగా సప్తగిరి సర్కిల్ పరిసర ప్రాంతాలలో తోపుడుబండ్లను ఉన్న పళంగా ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధికారులు తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని యం.యం.డి. ఇమామ్ పేర్కొన్నారు. అందులో భాగంగా జీవనోపాధిగా 20 సం.లుగా వ్యాపారం చేసుకునే 50 చిరు వ్యారస్తులు రోడ్డున పడ్డ వారి కుటుంబాలను ఆదుకోవాలని


ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు తిరిగి వారి వ్యాపారాన్ని కొనసాగించుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు యం.యం.డి.ఇమామ్ , చిరు వ్యాపారస్తులతో డిఆర్ఓ మాలోల ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ విషయం పై నగర మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి డి.ఈ., ఎస్.ఈ.లను, నగర ఎమ్మెల్యే ను కలిసిన స్పందన లేదన్నారు. నగరంలోని షాపింగ్ మాల్స్, హోటల్స్ కు పార్కింగ్ కల్పించే దిశగా తోపుడు బండ్ల జీవితాలను నాశనం చేయడం సబబు కాదన్నారు. ఒక వైపు కుటుంబ సభ్యుల అనారోగ్య సమస్యలు, తీసుకున్న అప్పుల తీర్చుకోవడానికి వ్యాపారం లేక పోవడంతో ఆర్థిక సమస్యలు, స్కూళ్లు, కాలేజీలు ప్రారంభమవుతున్న సమయంలో పిల్లలను చదివించుకోవడానికి రోజు రోజుకు చిరు వ్యాపారస్తులు పడుతున్న వారి పరిస్థితిని జిల్లా కలెక్టర్, నగర ఎమ్మెల్యే, యం.పీ. లు మానవతా దృక్పథంతో స్పందించి వారికి అండగా నిలుస్తూ వెంటనే న్యాయం చేయాలని యం.యం.డి.ఇమామ్ కాంగ్రెస్ పార్టీ ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ సాకే హరి, ప్రభాకర్, మంజు, భాష, జిలాన్, మల్లికార్జున, దేవానంద్, సురేంద్ర, నరసింహ రెడ్డి, ఓబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కు మరో ముందడుగు

## మంత్రి సత్యకుమార్ చొరవతో అదనంగా రూ.2.60 కోట్లు

**1.889 ఎకరాల భూసేకరణలో కీలక పురోగతి -రూ.32.60 కోట్లతో బ్రిడ్జ్ తొలి దశకు గ్రీన్ సిగ్నల్**





GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

R&B Dept. - Stage-I Re-revised Administrative Sanction for "Construction of ROB in lieu of LC No.2, at Railway Km.1/3-4 of Dharmavaram–Pakala station on Damajipalli–Tadipatri road at Km.17/2 in Sri Satyasai district " – Accorded – Orders - Issued.

TRANSPORT, ROADS AND BUILDINGS (ROADS.II) DEPARTMENT

G.O.RT.No. 319 Dated: 29-05-2026

Read the following:-

1. G.O.Rt.No.27, Transport Roads & Buildings (Roads.II) Department, dated: 28.01.2020.
2. G.O.Rt.No.47, Transport Roads & Buildings (Roads.II) Department, dated: 17.02.2023.
3. From the Engineer-in-Chief (R&B) NH & CRF, A.P., Vijayawada, Letter No. SetuBandhan-CRIF/ROBS/LC 2/ DCE(NH&CRF)/EE/DEE5/AEE2/ 2025, Dt:15-04-2026.

*****

ORDER:-

In the G.O. 1st read above, orders were issued according Administrative Sanction for the stage-I activities of the subject work for Rs.30.00 Cr. with details as follows:

5054-05-101-11-04-530-532: Rs. 1699.00 Lakhs (Lands)
5054-05-101-11-04-530-531: Rs. 331.00 Lakhs (Shifting of utilities)
Rs. 2030.00 lakhs

2. In the G.O. 2nd read above, subsequently, as the cost of land and solatium on the buildings valuation (Stage-1component) was increased by Rs.9.70 Crores, orders were issued according Revised Administrative Sanction for the Stage-I activities of the subject work for Rs.30.00 Cr. with details as follows:

5054-05-101-11-04-530-532: Rs.2750.48 Lakhs (Lands)
5054-05-101-11-04-530-531: Rs.249.52 Lakhs (Shifting of utilities)
Rs. 3000.00 lakhs

3. The Engineer-in-Chief (R&B) NH & CRF, A.P., Vijayawada, vide letter 3rd read above has informed the Government, as a result of the Court-direction, re-acquisition process is taken up and the land acquisition cost has increased by 2.60 crores. Accordingly, the Revised Estimate for Stage-I has been prepared for 3260.00 lakhs, incorporating the enhanced LA provisions :

i. Total extent of L.A : 1.889 Acre. (130 land losers)
ii. Completed L.A: 1.141 Acre. (Payment made to 98 land losers)
iii. Completed L.A: 0.582 Acre. (Payment made to 27 land losers)
iv. Balance to be acquired: 0.166 Acre.

1

The details are as follows:

| S. No. | Original Administrative sanction | Revised Administrative sanction | Total LA in Acres for 130 members | Payment credited to the land losers | Excess amount required | Total Amount |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| 1 | Rs.1699.00 Lakhs | Rs. 2750.48 Lakhs | 1.889 Acres | Rs.1589.28 Lakhs(for 98 members for1.141 Acres) Rs.1074.441 akhs(for 27 members for 0.582 Acres). Rs.2663.72 lakhs | Rs. 260.00 lakhs. (for recovery of the balance extent of 0.166 acres of land) | Rs. 3010.48 lakhs |

Hence, due to the increase in Land Acquisition for the subject work, the total stage -1 amount is increased and the details are as follows:

| S. No. | Original Administrative sanction | Revised Administrative sanction | Excess amount required | Total Amount (Present required) |
| --- | --- | --- | --- | --- |
| 1 | Rs. 2030.00 lakhs | Rs. 3000.00 lakhs | 260.00 lakhs | Rs. 3260.00 lakhs |

5054-05-101-11-04-530-532: Rs. 3010.48 Lakhs (Lands)
5054-05-101-11-04-530-531: Rs.249.52 Lakhs (Shifting of utilities) – As per RAS already accorded Rs. 3260.00 lakhs

4. After careful examination of the matter, Government hereby accord Stage-I Re-revised Administrative Sanction for an amount of Rs.3260.00 lakhs towards stage-I activities for the work "Construction of ROB in lieu of LC No.2, at Railway Km.1/3-4 of Dharmavaram–Pakala station on Damajipalli–Tadipatri road at Km.17/2 in Sri Satyasai District" The expenditure on this to be met within the budget allocation onlyand this is the final sanction to the work.

5. The Engineer-in-Chief (R&B) NH & CRF, Vijayawada, A.P., is directed to follow all the guidelines issued by the MoRTH, Govt. of India, & also the provisions of APPW D-Code, APDSS and further instructions from time to time while execution of the works.

6. The Engineer-in-Chief (R&B) NH & CRF, Vijayawada, A.P., shall take further necessary action accordingly.

2

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జూన్ 01,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ) నిర్మాణానికి మరో కీలక ముందడుగు పడినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ధర్మవరం ప్రజలకు అత్యంత అవసరమైన మౌలిక సదుపాయాల్లో కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం ఒక ముఖ్యమైన అంశమని, గతంలో వివిధ కారణాలతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా ముందుకు తీసుకెళ్తోందని పేర్కొంది. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వారికి పూర్తి న్యాయం చేస్తానని మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రజలకు హామీ ఇచ్చారని, ఎన్నికల అనంతరం ఆ హామీ అమలుకు కార్యాచరణ ప్రారంభించి దశలవారీగా బాధితులకు న్యాయం చేస్తున్నారని మంత్రి కార్యాలయం వివరించింది. ముఖ్యంగా భూముల విలువలు పెరగడం, కోర్టు ఆదేశాల మేరకు భూసేకరణ ప్రక్రియలో మార్పులు చోటుచేసుకోవడం వల్ల నిర్వాసితులెవ్వరూ నష్టపోకూడదనే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపింది. ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా వారికి న్యాయమైన పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొంది. ఈ ప్రాజెక్టు ప్రారంభ దశలో భూసేకరణ, యుటిలిటీ మార్పుల కోసం రూ. 20.30 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేయగా, అనంతరం భూముల విలువలు పెరగడంతో ఆ మొత్తాన్ని రూ. 30 కోట్లకు పెంచినట్లు వివరించింది. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు భూసేకరణ ప్రక్రియలో అదనపు వ్యయభారం ఏర్పడటంతో మరో రూ. 2.60 కోట్లు అదనంగా అవసరమైన నేపథ్యంలో మొత్తం ప్రాజెక్టు తొలి దశ పరిపాలనా వ్యయం రూ. 32.60 కోట్లకు పెరిగినట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. అలాగే మొత్తం 1.889 ఎకరాల భూసేకరణ ప్రక్రియలో భాగంగా 130 మంది భూ యజమానులు ఉండగా, ఇప్పటికే 98 మంది భూ యజమానులకు 1.141 ఎకరాలకు సంబంధించి సుమారు రూ. 15.89 కోట్లు పరిహారం చెల్లింపులు పూర్తిచేయడం జరిగిందని, మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో మరో 27 మంది భూ యజమానులకు 0.582 ఎకరాలకు సంబంధించి సుమారు రూ. 10,74,43,588 కోట్ల పరిహారం జమ చేయడం జరిగిందని మంత్రి కార్యాలయం పేర్కొంది. ఇంకా కేవలం 0.166 ఎకరాల భూమి సేకరణ మాత్రమే మిగిలి ఉందని, ఆ భూసేకరణకు అవసరమైన అదనపు పరిహారం వ్యయంగా రూ. 2.60 కోట్లు అవసరమైన నేపథ్యంలో నిర్వాసితులెవ్వరూ నష్టపోకుండా, ప్రస్తుత భూముల విలువలకు అనుగుణంగా వారికి పూర్తి న్యాయం జరిగేలా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో చర్యలు చేపట్టారని వివరించింది. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం, నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం అనే లక్ష్యాలతో మంత్రి సత్యకుమార్ యాదవ్ ముందుకు సాగుతున్నారని, ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి కొనసాగుతోందని మంత్రి కార్యాలయం పేర్కొంది. అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం అనే లక్ష్యాలతో

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంలో కట్టుబడి ఉందని మంత్రి కార్యాలయం వెల్లడించింది.

# ఎనుములపల్లికి అభివృద్ధి బాట

## జాతీయ రహదారికి అనుసంధానంగా కొత్త రోడ్డు

**భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



**శ్రీ సత్య సాయి (పుట్టపర్తి), జూన్ 01,(రిపబ్లిక్ న్యూస్):** గ్రామాల అభివృద్ధికి మెరుగైన రహదారి సౌకర్యాలు అత్యంత కీలకమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎనుములపల్లి నుంచి జాతీయ రహదారి వరకు నిర్మించనున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ప్రధాన ఆధారమని, మంచి రహదారులు ఉంటే రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు అనేక విధాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు బెస్త చలపతి ,ఉమాపతి, సుధాకర్ , భాస్కర్ రెడ్డి,లక్ష్మీనారాయ రెడీ ,రంగారెడ్డి రైతులు గ్రామస్థులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రిపబ్లిక్

మంగళవారం 2 జూన్ 2026

# ఉత్తమ పోలీస్ ఏ.ఖాజా కు ఘనంగా సన్మానం చేసిన ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు.

**పాములపాడు జూన్ 1 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడులోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ఇక్కడి నుండి వెలుగోడు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న ఉత్తమ పోలీస్ ఏ.ఖాజా కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షా అలీ, మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలీ, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు, సిపిఎం పార్టీ నాయకులు డి.స్వామన్న, టి.వెంకటేశ్వరరావు, వైయస్సార్సీపి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ బాషా, వాల్మీకి సంఘం నాయకులు తిరుపతయ్యలు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు ఎస్.షేక్షాఅలీ (కాంగ్రెస్), కో ఆప్షన్ మెంబర్ ఎస్.ముర్తుజాఅలీ, డివిఎంసి మెంబర్ ఎల్.నాగరాజు, కే.అంకన్న(మాల మహానాడు), సయ్యద్ బాషా (వైఎస్ఆర్సిపి), సిపిఎం పార్టీ నాయకులు డి.స్వామన్న, టి.వెంకటేశ్వరరావు,




జూటూరు తిరుపతయ్య(వాల్మీకి) లు మాట్లాడుతూ మన కానిస్టేబుల్ ఏ.ఖాజా ఏ పోలీస్ స్టేషన్లో పనిచేసిన కూడా తన విధులు సిన్సియారిటీగా నిర్వహిస్తూ, నీతి, నిజాయితీగా, నిష్పక్షపాతంగా, సామరస్యంగా పనిచేయడం జరిగిందన్నారు. ఆయన సేవలను గుర్తించి గత స్వాతంత్ర దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ ఉత్తమ పోలీస్ ప్రశంసా పత్రాన్ని ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఆయన నేను పోలీస్ కథ అనే గర్వం లేకుండా అధికారులతో, ప్రజా ప్రతినిధులతో, ప్రజా సంఘాల నాయకులతో, ప్రజలతో స్నేహ పూర్వకంగా ఫ్రెండ్లీ పోలీసు కు నిదర్శనంగా ఉత్తమ సేవలు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆయన భవిష్యత్తులో ప్రమోషన్లు పొంది ప్రజలకు ఒక మంచి పోలీసు అధికారి గా సేవలందించాలని ఆ దేవుని ప్రార్థిస్తూ కోరుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎర్రగూడూరు టిడిపి నాయకుడు మంజుల నాగార్జున, ప్రజా సంఘాల నాయకులు మైమాకర్, జాకీర్, సోషల్ మీడియా ప్రతినిధులు గోవిందు, మోసే, నాగ స్వామి నాయక్, ఎస్.షర్ఫుద్దీన్ అలీ, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కర్నూలుఎంపీ బస్తిపాటి నాగరాజు 47వజన్మదిన వేడుకలు ఘనంగా

**కర్నూలు ప్రతినిధి, జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలుఎంపీ బస్తిపాటి నాగరాజు 47వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..తన సొంత గ్రామం పంచలింగాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ నాగరాజు కేక్ కట్ చేశారు..అనంతరం రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, జాతీయ బీ.సీ సంక్షేమ సంఘం, పలువురు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ కేకులు కట్ చేశారు.. తన పుట్టినరోజును పురస్కరించుకుని ఎంపీ అశోక్ నగర్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తన పుట్టినరోజు రోజు వేడుకలు జరిపిన వారితో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు, జాతీయ బీ.సీ సంక్షేమ



సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, టీడీపీ నాయకులు పంచలింగాల గ్రామస్తులు,ముప్పసాని సుధాకర్, గ్రామ సర్పంచ్ కృష్ణ యాదవ్ ,రఫీ, రాజేష్ ,దావీదు ,ఎర్రన్న, తరుణ్ తేజ, మణి తేజ, మద్దిలేటి ,ఉష ,అన్నయ్య అందరు కలిసి బస్తిపాటి నాగరాజు పార్లమెంటు సభ్యులకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. కర్నూలుఎంపీ బస్తిపాటి నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు పలువురు ప్రజాప్రతినిధులు ఫోన్లో, సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు, మంత్రులు నారా లోకేష్, టీ.జి భరత్ లతో పాటు పలువురు ఎంపీలు, జిల్లాకు చెందిన ఎం.ఎల్.ఏ.లు , నాయకులు ఎంపీ నాగరాజుకు బర్త్డే విషెస్ తెలియజేశారు

# రైతులకు 90%శాతం సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐ కేఎస్ కల్లూరు మండలం కార్యదర్శి బిబి రాముడు

**కల్లూరు ప్రతినిధి, జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్)** రైతులకు 90% శాతంసబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే నాగేంద్రయ్య మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం రైతులందరికీ కావలసిన అన్ని రకాల పంటలకు సంబంధించి విత్తనాలు 90% శాతం సబ్సిడీతో అందించాలని, అదేవిధంగా మార్కెట్లో ఎరువులో మందులు ఫర్టిలైజర్ షాపులలో విస్తృతంగా తనిఖీలు చేసి నాణ్యమైన ఎరువులను మందులను విక్రయించేలా చర్యలు చేపట్టాలని చాలా చోట్ల ఫెర్టిలైజర్ షాపులలో అధిక ధరలకు అమ్ముతున్నారని వాటిని నియంత్రించి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులు విక్రయించేలా చర్యలు



తీసుకోవాలని మరియుఅలాగేపెట్రోల్.డీజిలు. గ్యాస్. ధరల పెంపుదను ఉపసంహరించుకోవాలి.

పెట్రోలు డీజిల్ పై మూడు రూపాయలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం వెయ్యడాన్ని తక్షణమే





ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె పుల్లన్న, భాష, బోయ సంకులు, బీమడ్ , దూపాడు వెంకటస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత

## - తహసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయిత్రి, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కోటేశ్వరమ్మ

**బండి ఆత్మకూరు, జూన్ 1, (రిపబ్లిక్ న్యూస్):-** నేటి ఆధునిక సమాజంలో కూడా ఎంతో మంది తల్లిదండ్రులు బాలికలకు చిన్న వయసులోనే పెళ్లి చేసి అత్తవారింటికి పంపుతున్నారని.. ఇలాంటి బాల్య వివాహాలు నిర్మూలించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తహసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కోటేశ్వరమ్మ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, బాలల సంరక్షణ జిల్లా అధికారి డి.స్వప్న ప్రియదర్శిని ఆధ్వర్యంలో పలు శాఖల గ్రామస్థాయి అధికారులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు గ్రామీణ ప్రాంతాల్లో




పనిచేసే సిబ్బందికి బాలల హక్కులు, రక్షణ చట్టాల పై పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంరక్షణ కార్యదర్శి, వీఆర్వోలు, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ఇలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామాల్లో బాలల హక్కులపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా బాలలపై జరుగుతున్న అఘాయిత్యాల నుంచి వారు ఏ.విధంగా రక్షణ పొందాలనే అంశాలపై వివరించాలన్నారు. వీటివల్ల భవిష్యత్తులో బాలలపై జరుగుతున్న అఘాయిత్యాలనుంచి రక్షణ కల్పించవచ్చునన్నారు. అలాగే పిల్లలతో ప్రమాదకరమైన పనులు చేయించడాన్ని కూడ ప్రభుత్వం నిషేధించిందన్నారు. ప్రత్యేకంగా బాలల హక్కుల ఉల్లంఘనలను పరిశీలించడానికి జాతీయ, రాష్ట్ర స్థాయిల కమిషన్లు ఏర్పాటు అయ్యాయని వారు తెలిపారు. పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు వేధింపుల నుండి రక్షణ కల్పించడం కోసం కఠినమైన పోక్సో యాక్ట్ ను ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ఏఎస్ఐ అగ్బర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనలో పోలీసుల సహకారం ఉంటుందని తెలిపారు. బాలల హక్కులు ఇలాంటి రక్షణ చట్టాల పై అవగాహన కల్పించడం వల్ల బాల్యవివాహాల అరికట్టడంతో పాటు భవిష్యత్తులో బాలల పై జరిగే లైంగిక వేధింపులు రక్షణ కల్పించవచ్చు అన్నారు.అనంతరం బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ సాధించే దిశగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వీర్వోలు, మహిళ సంరక్షణ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, వీవోఏలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

## పాల్గొన్న టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్

**పాములపాడు జూన్ 1 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఈరోజు జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్, గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొని, కొత్తగా మంజూరైన పింఛన్ ముంతమ్మ బాయి కి పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా కంభం మోహన్ గౌడ్ గ్రామంలోని పెన్షన్ లబ్ధిదారులైన వృద్ధుల, వితంతువుల, దివ్యాంగుల, బెడ్ పేషెంట్ల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం ఎల్లప్పుడూ



అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రతినెలా ఒకటో తేదీనే మా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, సమయపాలనతో పెన్షన్లను నేరుగా ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు అందిస్తూ ప్రజల హృదయాలను గెలుచుకుంటుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం లబ్ధిదారులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య, గ్రామ సచివాలయ సిబ్బంది ఖాసీం, టిడిపి నాయకులు గంటా రమేష్, ధర్మవరం మల్లికార్జున నాయుడు, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బమ్మ, శంకర్ రాములు నాయక్, మద్దూరు వెంకటస్వామి, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# లొద్ది పల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్ల కార్యక్రమం

## మండల టిడిపి కన్వీనర్ నాగిరెడ్డి

**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్)** సోమవారం ఉదయం నంద్యాల పార్లమెంటు అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే చరిత రెడ్డి,ఆదేశాల మేరకు ఓర్వకల్లు మండలం లొద్దిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల టిడిపి అధ్యక్షులు దుగ్గపుట్టి నాగిరెడ్డి, నన్నూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ నాగేశ్వర్ రెడ్డి, లొద్ది పల్లె టిడిపి నాయకులు పరమేశ్వర్ రెడ్డి, గిడ్డయ్య , అధికారులు మరియు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సోమయాజులు పల్లె మరియు కాల్వబుగ్గ గ్రామంలో బడి పిలుస్తుంది కార్యక్రమం

## తల్లిదండ్రులుఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

## ఓర్వకల్లు మండల విద్యాశాఖ అధికారి జి ఓంకార్ యాదవ్



**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్)** సోమవారం రోజున ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లె మరియు కాల్వబుగ్గ గ్రామంలో బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, గ్రామంలో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జీ.ఓంకార్ యాదవ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు



లిల్లీ పుష్పరాణి , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాంప్రసాద్ రెడ్డి,మరియు ఉపాధ్యాయులు, ,విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వీజూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అనగా మధ్యాహ్నం భోజనం పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, బెల్ట్, నోటు పుస్తకాలు మొదలగునవి ఉచితంగా అందజేస్తున్నారని తెలియజేయడం జరిగింది.

# వారసంత ను ప్రారంభించిన సర్పంచ్ తీట్ల లహరి రాజేష్







**మల్లాపూర్ జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్)** మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి వారసంతను ప్రారంభించిన రేగుంటసర్పంచ్ తీట్ల లహరి రాజేష్.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వారసంత ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని, ఇకనుండి ప్రతి ఆదివారం నాడు బైపాస్ రోడ్డులో వారసంత జరుగుతుందన్నారు. రైతులు పండించే కూరగాయలను నేరుగా సంతలో విక్రయించుకోవాలని, వారసంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కలుసాని రాజన్న, కత్తి నరేష్, బషీర్, బాస రాజరెడ్డి మాజీ సర్పంచులు నిమ్మల భూమరెడ్డి, రంగు రామాగౌడ్, నాయకులు సురకంటి తిరుపతి రెడ్డి, మండ మల్లారెడ్డి, దేవరాజం మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

- డీఎస్సీ అక్రమాలపై అనంత 'యువజనాగ్రహం'
- అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన
- భారీగా తరలివచ్చిన యువజన విభాగం నేతలు, కార్యకర్తలు
- పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్
- మెరిట్ లిస్ట్, ఎంపిక వివరాలు వెల్లడించకపోవడం ఏంటి
- నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలని అనంత డిమాండ్
- రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా చేతగాని, పనికిమాలిన దద్దమ్మ
- యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపాటు
- అక్రమాలకు బాధ్యత వహించి నారా లోకేష్ రాజీనామా చేయాలి














**అనంతపురం కలెక్టరేట్, జూన్ 01,(రిపబ్లిక్ న్యూస్):** ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ అని యువజన విభాగం నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ2025లో అక్రమాలు జరిగాయంటూ వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం నేతలు ఆరోపించారు. అభ్యర్థులకు న్యాయం చేయడంతో పాటు డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. పెద్ద ఎత్తున యువజన విభాగం నేతలు, కార్యకర్తలు హాజరై కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా "ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ అంటూ" నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం యువత జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. "కూటమి పాలనలో లోకేష్‌కు ఉద్యోగం..నిరుద్యోగులకు శఠగోపం" నిరుద్యోగుల పొట్టగొట్టడం .. సిగ్గుసిగ్గు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. ఆ తర్వాత కలెక్టరేట్ ఎదుట బైఠాయించి డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా దుర్వినియోగం, అర్హతలేని వారికి ఉద్యోగాల కేటాయింపు, పేపర్ లీకేజీ ఆరోపణలు, ఫేక్ సర్టిఫికెట్లతో ఎంపికలు జరిగిన అంశాలపై సీబీఐ దర్యాప్తును కోరారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజేశారు.

**నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలి : అనంత వెంకటరామిరెడ్డి**

యువజన విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేపట్టిన ఆందోళనలో వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం.. లేని పక్షంలో రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. ముఖ్యమంత్రి అయ్యాక మోసం చేశారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో బీజేపీ, జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చి మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని మండిపడ్డారు. ఎన్నికల ముందు 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి తీరా 16 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారని.. తీరా డీఎస్సీ ప్రక్రియలోనూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నిరుద్యోగ యువత పట్ల కూటమి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరించిందని, డీఎస్సీలో మెరిట్ జాబితా ప్రకటించకపోవడం ఏంటని ప్రశ్నించారు. లక్షలాది రూపాయలకు పోస్టులు అమ్ముకున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత, విద్యార్థులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షకు సంబంధించి పేపర్ లీకేజీ బయటపడిందని, రాష్ట్రంలో డీఎస్సీలో అక్రమాలు బయటపడ్డాయన్నారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో 1.35 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని గుర్తు చేశారు. దేశంలో ఏ పరీక్షలు జరిగినా మెరిట్ లిస్ట్ విడుదల చేస్తారని, కానీ ఏపీలో మాత్రం డీఎస్సీ పరీక్షలకు సంబంధించి మెరిట్ జాబితా ఎందుకు విడుదల చేయలేదు? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు నిజాయితీ ఉంటే తక్షణం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బర్తరఫ్ చేసి సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

**విద్యాశాఖ మంత్రిగా చేతగాని దద్దమ్మ : సాకే చంద్రశేఖర్**

రాష్ట్రంలో చేతగాని, పనికిమాలిన దద్దమ్మ విద్యాశాఖ మంత్రిగా ఉన్నారని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు. బాగా చదువుకుంటే ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని యువత భావిస్తే డీఎస్సీ పేరుతో అక్రమాలకు పాల్పడి యువత ఆశలపై నీళ్లు చల్లారని తెలిపారు. ఎన్నికలకు ముందు యువగళం పేరుతో నారా లోకేష్ అనేక హామీలు ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాక అడుగడుగునా యువతను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తండ్రీకొడుకులు ఇద్దరూ డీఎస్సీపై తొలి సంతకం చేశారని, పరీక్షల నిర్వహణంలో విఫలం అయ్యారన్నారు. పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు.. రాష్ట్రంలోని యువతను కూడా ఓట్లు వేయించుకుని మరీ వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు. డీఎస్సీ మెరిట్ లిస్ట్ విడుదల చేయకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. డీఎస్సీ అక్రమాలపై మాట్లాడితే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, వాటికి భయపడే పరిస్థితి లేదన్నారు. యువత తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో యువతే మిమ్మల్ని జుట్టుపట్టుకుని రోడ్డు మీదకు ఈడ్చుకొస్తుందని హెచ్చరించారు. నిరుద్యోగుల తరఫున శాంతియుత నిరసన తెలుపుతుంటే పోలీసులతో అడ్డుకునే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. "విద్య, వైద్యం అనేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధానమైతే.. మద్యం, గంజాయి చంద్రబాబు విధానమని.. బోత్ ఈజ్ నాట్ సేమ్" అంటూ నారా లోకేష్‌కు చురకలంటించారు. విద్యాశాఖలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, రామాంజి, రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు, రాష్ట్ర కార్యదర్శి రాజేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లోకనాథ్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, సురేష్, వంశీ, బిల్లే నాగార్జున, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, నియోజకవర్గాల అధ్యక్షులు అబ్దుల్ బషీద్, తలారి చరణ్, బసవన్న గౌడ, భాస్కర్‌రెడ్డి, అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస గురుదత్త, ఉపాధ్యక్షులు వినీత్, ఉదయ్, యువజన విభాగం నేతలు మసూద్, మైను, హర్ష, నగేష్, రాంభూపాల్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, జగదీష్, రెడ్డి సాహిత్, నరేంద్ర, రిజ్వాన్, రోహిత్, మనోజ్, సూర్య, చరణ్, షాషు, కోడూరు రాము, సాయి, అఫ్రీది, మాజీ మేయర్ వసీం, వైసీపీ నేతలు అనంత చంద్రారెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, పామిడి వీరాంజనేయులు, కొండ్రెడ్డి ఓబిరెడ్డి, వెన్నం శివారెడ్డి, ఇసాక్, సైఫుల్లా బేగ్, రమణారెడ్డి, సంపంగి రామాంజినేయులు, నరేంద్రరెడ్డి, మహేష్‌రెడ్డి, కైలాష్, సాకే చిరంజీవి, గుజ్జల శివయ్య, హరి, మనోజ్, తబ్రేజ్, కిరణ్, విష్ణువర్ధన్, అమ్మవారిపేట శ్రీకాంత్, సతీష్, శ్యాం, షెక్షా, కుమార్ తదిరుతులు పాల్గొన్నారు.

# డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి

**వైసిపియువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి**

**కర్నూలు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన వైసిపి నాయకులు -మెగా డీఎస్సీ కాదు మెగా అవినీతి**








**కల్లూరు ప్రతినిధి, జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ నియామకాల ప్రక్రియలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలు, అక్రమాలు మరియు అర్హులైన అభ్యర్థులకు జరిగిన అన్యాయాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ బాధితురాలు షేక్ హసీనాబీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి, బుట్టా ప్రతుల్ కలిసి కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా షేక్ హసీనాబీ మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్షలో అర్హత సాధించి అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ చివరి దశలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయ్యాక ఉద్యోగం వచ్చినట్లు సమాచారం అందినా, అనంతరం ఎలాంటి కారణం చెప్పకుండా నియామక పత్రం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. తనలాంటి ఎన్నో మంది అభ్యర్థులు అన్యాయానికి గురయ్యే అవకాశముందని పేర్కొంటూ నిష్పక్షపాత విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. అనంతరం కాటసాని శివ నరసింహారెడ్డి మాట్లాడుతూ. లక్షలాది నిరుద్యోగ యువత భవిష్యత్తుకు సంబంధించిన డీఎస్సీ నియామకాల ప్రక్రియపై రాష్ట్రవ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. మెరిట్ జాబితాల వెల్లడిలో పారదర్శకత లేకపోవడం, ఎంపిక ప్రక్రియపై సందేహాలు నెలకొనడం, అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు దక్కకపోవడం వంటి అంశాలు యువతలో తీవ్ర ఆందోళనకు కా ర ణ వ ు వ ు త ు న్నా య ని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాల నిర్వహణ, ఫేక్ సర్టిఫికెట్ల వినియోగం, మెరిట్ ఎంపిక విధానం, ఉద్యోగాల కేటాయింపులో జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై సీబీఐ లేదా ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని అర్హత కలిగిన ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. డీఎస్సీ నియామకాలపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, విద్యార్థులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి, డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి", "నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడవద్దు", "అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, జిల్లా కార్యదర్శి మధు, ఎమ్మిగనూరు యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్, కోడుమూరు యువజన విభాగ అధ్యక్షులు ఎం.కే. వెంకటేష్, పాణ్యం యువజన విభాగ అధ్యక్షులు దుర్గ, పత్తికొండ యువజన విభాగ అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, పాణ్యం పబ్లిసిటీ విభాగ అధ్యక్షులు సాయి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి తదితరులు పాల్గొని బాధితులకు సంఘీభావం తెలిపారు. డీఎస్సీ బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు, నియామకాలలో జరిగిన ప్రతి అవకతవకపై నిజాలు వెలుగులోకి వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకులు స్పష్టం చేశారు

# ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ

**పాల్గొన్న అంబికా , ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**అనంతపురం, శింగనమల (సంక్షేమం), జూన్ 01,(రిపబ్లిక్ న్యూస్):** శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల ను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా వివిధ రకాల పెన్షన్ 4వేలు నుంచి 15వేల రూపాయల వరకు భరోసా పథకం కింద పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం పేదలకు ఇస్తున్నటువంటి గొప్ప భరోసా అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి నెల ఒకటో తారీఖున ఉదయమే పెన్షన్ కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నదని, ఎంతోమంది తమ జీవనోపాధికి, జీవనానికి ఆసరాగా పెన్షన్ ఉపయోగపడుతున్నదని, ప్రజల సంక్షేమం కోసమే నిత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ కొరకు ఎంతో ఖర్చు పెడుతున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తున్న ఈ మంచి ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించాలని తెలిపారు.

**సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం**

ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. పెన్షన్ కార్యక్రమం అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీ, ఎమ్మెల్యే సందర్శించి చిన్నపిల్లలకు అందుతున్నటువంటి పౌష్టిక ఆహారము గురించి, ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేస్తున్నారు అడిగి తెలుసుకుని, కొన్ని సూచనలు అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, మండల రెవెన్యూ అధికారులు, స్థానిక గ్రామ సెక్రెటరీ, వెల్ఫేర్ అసిస్టెంట్, ఎంపీపీ దాసరి సునీత, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శైలజ, సొసైటీ చైర్మన్ కేసన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు వై కోటలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు.

**మండల మహిళాధికారులు హాజరు కావాలి.**

**ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు**



**రైల్వే కోడూరు జూన్ 1 రిపబ్లిక్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రతినెల మండలంలో ఒక గ్రామంలో మహిళల భద్రతపై మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మంగళవారం ఓబులవారిపల్లి మండలం వై కోట గ్రామంలో మహిళలకు భద్రతపై అవగాహన తదితర విషయాల పై అవగాహన కల్పించడం జరుగుతుందని సైబర్ నేరాలు. అలాగే సెల్ ఫోన్ మహిళలు మెడలో బంగారు చోరీలు తదితర విషయాలపై అప్రమత్తంగా ఉండేందుకు పోలీసులు ప్రత్యేకించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయి అధికారులు కూడా హాజరుకావాలని ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ నాయుడు కోరారు, ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు సిఐ శ్రీనివాస్ రావు, ఓబులవారిపల్లి మండల అధికారులు పాల్గొనాలని కోరుతున్నామన్నారు.

# సకాలంలో సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలి

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కోరిన సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ సామ్రాట్ గోవర్ధన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 1 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



అయితే సుమారు రెండు సంవత్సరాలుగా నేను సంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ మెంబర్గా కొనసాగుతున్నాను కానీ ఇప్పటివరకు విజిలెన్స్ కమిటీ మీటింగ్ జరగకపోవడం పట్ల ఆవేదనతో ఈరోజు సంగారెడ్డి జిల్లా గౌరవనీయులు కలెక్టర్ గారిని కలిసి విషయం వివరించడం జరిగింది కలెక్టర్ గారు కూడా సానుకూలంగా స్పందిస్తూ డి సి ఎస్ ఓ గారికి కచ్చితంగా సమావేశం జరపాలని కమిటీ సభ్యులు అందరి అభిప్రాయాలు సేకరించాలని తదుపరి వారి సేవలు ప్రభుత్వం వినియోగించుకోవాలని డి సి ఎస్ ఓ గారికి సూచన చేయడం జరిగింది డిసిఎస్ఓ గారు వెంబడే సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అలాగే కమిటీ సభ్యులు అందరూ అభిప్రాయాలను కూడా పరిధిలోకి తీసుకొని భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు అధికారులు సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతగా జిల్లా కలెక్టర్ గారికి మరియు డి సి ఎస్ ఓ గారికి ధన్యవాదాలు తెలిపారు

## పూలే అంబేద్కర్ సేవా రత్న అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి ప్రతినిధి జూన్ 1 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**




అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా రత్న ఉత్తమ సర్పంచ్ విద్యారత్న ఉమెన్ లీడర్షిప్ అవార్డుల స్వీకరణకు గాను బహుజన సాహిత్య అకాడమీ బి ఎస్ ఏ సంగారెడ్డి జిల్లా కమిటీ వారు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా తెలంగాణలోని హైదరాబాదులో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 19వ నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను అందజేస్తారు 2026 జూలై 12వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే ఈ కానీకన్ఫరన్స్ వెస్ట్రన్ ఇండియాలోని ఐదు రాష్ట్రాలైన మహారాష్ట్ర మధ్యప్రదేశ్ గుజరాత్ రాజస్థాన్ గోవా మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారాన్ని తెలియజేశారు ఒక్కరోజు పాటు నిర్వహించే ఈ కాన్ఫరెన్స్లో మార్నింగ్ స్టేషన్లో వెస్ట్రన్ ఇండియాలో ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తారు ఆఫ్టర్నూన్ నేషనల్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వహించబడును ఈ అవార్డులకు ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ మైనార్టీలతోపాటు పూలే అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేసే అగ్రకుల లా వారు కూడా దరఖాస్తు చేయవచ్చును అదేవిధంగా ప్రజా ఉద్యమకారులు సంఘ సేవకులు కవులు రచయితలు స్వచ్ఛంద సంస్థల వారు ఈ దరఖాస్తులకు అర్హులవుతారు ఈ ఈ భోజన సాహిత్య అకాడమీ కి జాతీయ అధ్యక్షుడుగా నల్లా రాధాకృష్ణ గారు అలాగే తెలంగాణ బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సామ్రాట్ గోవర్ధన్ గారు బాధ్యత లు నిర్వహిస్తున్నారు పై అవార్డులకు దరఖాస్తు చేయదలచిన వారు ఈ నెంబర్లను సంప్రదించండి

98 488 43 686  9666 8 4 8 301

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 1 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.
ఈ నెల 2 వ తేదీ మంగళవారం , జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి డీఎస్పీ ప్రసన్నకుమార్, డిపిఆర్ఓ రామచంద్ర రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఒక్కరికి తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం, వేదిక, అతిథుల కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత, తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు.



వేడుకలకు హాజరయ్యే ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, వేడుకలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
రేపు (జూన్ 02) జరగనున్న కార్యక్రమం వివరాలిలా ఉన్నాయి..
జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 7:45 గంటలకు లిముఖ్య అతిథి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారు తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తారు.
8 గంటల నుంచి 8:10 గంటల లోపు జాతీయ జెండాను ఆవిష్కరించాక, పోలీస్ శాఖచే గౌరవ వందనం స్వీకరిస్తారు.
అనంతరం 8:10 గంటల నుంచి 8:30 గంటల వరకు జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి ప్రసంగపాఠం చదివి వినిపిస్తారు.
ఈ సందర్భంగా 8:30 గంటల నుంచి 8:45 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర సాధనను స్ఫురింపజేసే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ

# బహుజనుల ఆత్మీయ ఆలింగన సభ ఘన విజయం

**ఆందోల్ జూన్ 1 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

జహీరాబాద్ పట్టణ బైపాస్ రోడ్డు సమీపంలోని ఇంద్రప్రస్థలో ఆదివారం సిద్దు రావణ్ ఆధ్వర్యంలో " బహుజనుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జాతి తల రాతలను మార్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని రాచపుండు లాంటి ఈ దేశ రాచరిక వ్యవస్థ మీద రాజకీయ యుద్ధం ప్రకటించిన కాన్షీరామ్ గారి ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ సభ నిర్వాహకులు బహుజన రథసారథి శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ గారు బహుజనుల ఆలింగనసభను నిర్వహించడం జరిగింది ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో జహీరాబాద్ గడ్డమీద నీలి జెండా రెపరెపలాడాలని ప్రతి నిమిషం శ్రమిస్తూ మీలో ఒకనిగా మీ బిడ్డగా బహుజన సైనికుని వలె సమాజ శ్రేయస్సును ఉద్దేశించి ఈ సభ నిర్వహించడం



జరిగింది మన ఊరు మన అభివృద్ధి మన స్థానికత అనే అంశాలను లేవనెత్తి అనేకమందికి ఉపాధి కలిగేలా భవిష్యత్తుతరాలలో జహీరాబాద్ పట్టణమును పారిశ్రామిక అభివృద్ధి పట్టణముగా తీర్చిదిద్దేలా ప్రతి ఒక్క బహుజనుని బాధ్యతగా మేలుకొలుపు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేసిన బహుజన బిడ్డలకి పేరు పేరునా ఉద్యమాభివందనము తెలియజేస్తూ ఈ కార్యక్రమంలోనరసింహ , బాలరాజ్ ,శంకర్, దీపక్ ఆకాష్ ,విష్ణు, రాజు , నర్సింగ్ రావు, రాములు, మొగులయ్య ఇస్మాల్ అప్ప అడ్వకేట్ ,ధనరాజ్, సుభాష్ బుద్ధిష్ట్ , అనంతయ్య, నరసింహులు టీచర్, అశోక్ రఘువీర్ బుద్ధిష్ట్ పలువురు యువకులు, సామాజిక నాయకులు, మాల సంఘ సభ్యులు



పాల్గొని రాజ్యాధికార దిశగా తమ వంతు తాము ఈ సభకు తమ ఐక్యతకు మద్దతు ప్రకటించారు

# మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు బెస్ట్

**నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా అడుగులు**

**ఆరోగ్య పరీక్షల నిర్వహించుకున్న కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 1 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , సౌజన్యంతో మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరము, నిర్వహించారు.మేడ్చల్ మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసమైన వారికి ఉచిత మందులు అందజేశారు.
ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వచ్చిందని ఈరోజు వైద్య



శిబిరం ఏర్పాటు చేసి జిల్లా అధికారులతో పాటు ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించుకున్నారని , అలాగే ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు .
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. శ్రీరాం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి శ్రీనివాస్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. శ్రీనివాస్ రావు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, ఎస్పై సత్యనారాయణ, సభ్యులు శంకర్ దయాళ్ చారి, తోట శ్రీనివాస్, వేణు పాల్గొని పేషంట్లకు సేవలందించారు.





# అల్మైపేట హైవే నుంచి ఊర్లోకి ఉన్న రోడ్డు నిర్మించాలి

## మంత్రికి విన్నపించుకుంటున్న అల్మయిపేట గ్రామ ప్రజలు

**ఆందోల్ ప్రతినిధి జూన్ 1 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



ఆందోల్ నియోజకవర్గం పరిధిలో నిత్యం 161 జాతీయ రహదారి అయినటువంటి హైవే పైనుంచి నిత్యం ఆందోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి
దామోదర్ రాజనర్సింహ నిత్యం ఏదో ఒక కార్యక్రమం తో నియోజకవర్గానికి వస్తూ ఉంటున్నారు అదేవిధంగా హైవేకు గ్రామంలో నుంచి హైవేకు ఆనుకొని ఉన్నటువంటి రోడ్డు పూర్తిగా గుంతల మాయమై ఊర్లో నుంచి రోడ్డు పోవాలన్న రోడ్డు నుంచి ఊర్లకు రావాలన్నా ఏదైనా ప్రమాదవశక్తుగా హాస్పటల్ కు కానీ జోగిపేట గాని వెళ్లాలంటే ఊర్లో నుంచి రోడ్డుకు వెళ్లేసరికి ఎవరికి ఏమవుతుందో అనే ఒక ఒక పెద్ద సమస్యగా రోడ్డు పరిస్థితి దాపురించింది రోడ్డు నిర్మాణం చేపట్టడం గురించి గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రజలు అనేక అవస్థలు ఇబ్బందులు పడుతున్నారని ఉద్దేశంతో అనేక అవస్థలు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున స్థానిక అధికారులు మంత్రిసహకారంతో రోడ్డు పనులు నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తారని అల్మైపేట గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు

# నిరుద్యోగులను పట్టించుకోని మంత్రి

## -ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి మరిచారు
## -ఇప్పటివరకు ఏ ఒక్క నిరుద్యోగి జీవనోపాధి చూపని వైనం

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 1 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ఆందోల్ నియోజకవర్గం లో ఉన్న 9 మండలాలు కలుపుకొని గత ఎమ్మెల్యే ఎన్నికల నుంచి ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కూడా అక్కడక్కడ నిరుద్యోగులు ప్రశ్నిస్తున్న నిరుద్యోగులైనటువంటి ప్రతి ఒక్కరికి పనిచేసే విధంగా నేను ఉంటానంటూ హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న నియోజకవర్గంలో ఉన్నటువంటి ఏ ఒక్క నిరుద్యోగి కూడా ఆసరాగా భరోసాను ఇవ్వకుండా నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఎన్నికల కంటే ముందు ఎన్నికల ప్రచారంలో భాగంగా చదువుకోని నిరుద్యోగులుగా చాలామంది ఉన్నారని ఎన్నికల ప్రచార సందర్భంలో ఎన్నోసార్లు విన్నపించిన ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఎలాంటి నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఉండకుండా చేసుకుంటానని మాట ఇచ్చిన మంత్రి ఇప్పుడు కనీసం ఆ మాటనే ఎత్తకుండా ఎవరైనా పని ఉండి వస్తే దురుసుగా మాట్లాడడం ఆయన యొక్క వైనం ఎందుకంటే ఎన్నికల్లంతసేపు ప్రజలు కావాలి ఎన్నికలు అయిపోయినంక లీడర్లు కావాలి ఇప్పటికైనా నిరుద్యోగ నిర్మూలన చేయటం కోసం నియోజకవర్గంలో కొన్ని కంపెనీలు తీసుకొచ్చి అందరికీ ఉపాధి కలిగే విధంగా చూడాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు అదేవిధంగా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రానికి మంత్రిగా ఉన్న దామోదర్ రాజనర్సింహ గారు నియోజకవర్గంలో ఉన్న తొమ్మిది మండలాల్లో ఇలాంటి నిరుద్యోగ యువకులు లేకుండా చేసే అవకాశం వారికి




ఉన్నప్పటికీ ఎందుకు నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారనే విషయం పెద్ద ప్రశ్నార్థకంగా మారింది దీనిపై వెంటనే మంత్రి గారు స్పందించి నిరుద్యోగు లు గా ఉన్న యువతను వెతికి చూసి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకొని వారి యొక్క కుటుంబానికి భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు

# ఘనంగా బాబాజీ జన్మదిన వేడుకలు

## అభిమానులు, కాలనీవాసుల మధ్య కోలాహలంగా నిర్వహణ
## శాలువాతో సత్కరించిన షకీల్ షఫీ -సేవా కార్యక్రమాలను కొనియాడిన నాయకులు





**అనంతపురం ప్రతినిధి, జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):**

నగరంలో బాలాజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం అనంతపురం నగరంలోని 22వ డివిజన్ మరువకొమ్మ కాలనీలో టీడీపీ మైనార్టీ నాయకుడు కట్టుబడి బాబాజీ జన్మదిన వేడుకలు జరిగాయి. కాలనీ ప్రజలు, అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. జన్మదిన వేడుకల సందర్భంగా కాలనీ మొత్తం సందడిగా మారింది. బాబాజీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఆయనకు పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముతవల్లీల సంఘం అధ్యక్షుడు కె.యం. షకీల్ షఫీ విచ్చేసి బాబాజీకి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పూలమాలలతో అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
కాలనీవాసులు, అభిమానుల హర్షధ్వానాల నడుమ బాబాజీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యువత, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబాజీ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ముఖ్యంగా మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రాజకీయ, సామాజిక రంగాల్లో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.వేడుకల్లో పాల్గొన్న అభిమానులు, కాలనీవాసులు బాబాజీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



**అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, జూన్ 1( రిపబ్లిక్ న్యూస్):** యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రామునాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ, శారీరక–మానసిక శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాభ్యాసానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించి, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చే లక్ష్యంతో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జూన్ 7 నుంచి 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 11న శ్రీశైలం మహాక్షేత్రంలో, జూన్ 12న మహానంది దేవస్థాన ప్రాంగణంలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే జూన్ 13న జిల్లాలోని యోగా అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక యోగా సాధన కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. గతంలో జాతీయ యోగ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలో 532 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ అందించినట్లు తెలిపారు. ఆ మాస్టర్ ట్రైనర్ల ద్వారా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వగా, వారు ప్రజలకు యోగా శిక్షణ అందిస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది కూడా మరింత విస్తృత స్థాయిలో ట్రైనర్లను గుర్తించి శిక్షణ ఇవ్వడంతో పాటు, ప్రజలను పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గత ఏడాది నెల రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఈసారి జూన్ 7 నుంచి జూన్ 21 వరకు 15 రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం, వార్డులో యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, శిక్షణ పొందిన సచివాలయ ఉద్యోగులు, పీఈటీలు, ప్రైవేట్ ట్రైనర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం వారు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించి ప్రజలకు యోగా నేర్పించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి శాఖ ప్రజలను సమీకరించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వివరాలను సచివాలయ లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. యోగాభ్యాసం నిర్వహించే ప్రదేశాలను ముందుగానే గుర్తించి వాటిని ఆన్‌లైన్ మ్యాపింగ్ చేయాలని, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈవోలు తదితర అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన వేడుకలను ఘనంగా నిర్వహించి, ప్రజల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# అంతా మా ఇష్టం...!

## ఏపీఎండిసికి ఆకంపెనీపై ఎందుకో అంత ప్రేమ.....!

### ఏప్రభుత్వం వచ్చిన ఆ కంపెనీకే సింహభాగం ముగ్గురాయి ఎందుకో..






**రైల్వే కోడూరు జూన్ 1 రిపబ్లిక్ న్యూస్.** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీ ఎండిసీ సంస్థలో ఉత్పత్తి అవుతున్న ఏ గ్రేడ్ ఖనిజం అలాగే బి గ్రేడ్ ఖనిజం, సీఎండి ఖనిజాలు ఏన్ని ప్రభుత్వాలు మారిన అటు వైసిపి అయినా ఇటు తెలుగుదేశం అయినా కూటమి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పటికీ అంతా మా ఇష్టం అన్నట్లు ఒక ఎక్స్పోర్ట్ కంపెనీకి అధికంగా ముగ్గు రాయి సరఫరా చేయడం వెనుక రాష్ట్ర నాయకులు, ఉన్నత అధికారులు,ఏపీఎండిసి సంస్థకు చెందిన వారి హస్తం ఉన్నట్లు మంగంపేటలో ప్రజలు కోడై కూస్తూన్నారని పలువురు విమర్శిస్తున్నారు అంతేకాకుండా ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ ఎండిసి సమస్థ 60 లక్షలు తన్నులు ఆ ఎక్స్పోర్ట్ కంపెనీకి ముగ్గురాయి ఖనిజాన్ని టెండర్లకు పిలిచి ఒక టన్ను 2100 రూపాయలు ఉన్నప్పటికీ ఆ ఎక్స్పోర్ట్ కంపెనీకి 1600 రూపాయలకే టన్ను టెండర్లు దక్కించుకోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అంతేకాకుండా ప్రస్తుతం బయ్యర్లకు స్థానిక మిల్లర్లకు 2100 చొప్పున టన్ను ధర డివో కడితే కానీ ఏపీఎండిసి అధికారులు మిల్లర్లకు రాయి సరఫరా చేయలేదని పలువురు ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బల్కుగా 60 లక్షలు టన్నులు సిఎండి ముగ్గురాయి ఖనిజాన్ని ఒకే కంపెనీకి టెండర్ల ద్వారా ఎలా దక్కించడం జరిగిం దని ఏద్దేవా చేసారు,కొంతమంది సీక్రెట్ టెండర్ల బాగోతాన్ని ప్రలోభాలకు లోనై ఆ కంపెనీకి అందజేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు,ఆర్థిక విశ్లేషకులు కూడా ఒకే ఎక్స్పోర్ట్ కంపెనీకి ఏపీఎండిసి అధికారులు ఎందుకు సహకరిస్తున్నారని అలాగే. ఏపీ ఎండిసీ కి ఆ ఎక్స్పోర్ట్ కంపెనీ పై ఎందుకు అంత ప్రేమ కురిపిస్తున్నారు అని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు అటు నాయకులు ఇటు అధికారులకు లక్షల రూపాయల్లో లేక కోట్ల రూపాయల్లో. ముడుపులు అందాయ లేదా లోపాయి కారి ఒప్పందాలు కుదుర్చుకున్నారా. అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు,అంతేకాకుండా ఇలా టెండర్లు పిలవడంతో ఏపీఎండిసి సంస్థకు కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్లు ఆర్థిక విశ్లేషకులు అంచన వేస్తున్నారు కొందరు నాయకులు ఉన్నది రాస్తే, ఉన్నది మాట్లాడితే ప్రెస్ మీట్ లు పెట్టి కొంతమంది ఆ ఎక్స్పోర్ట్ కంపెనీని వెనకేసుకొస్తూఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి రెండు రోజులు పాటు ప్రెస్ మీట్ లు నిర్వహించారని పలువురు కార్మిక నాయకులు ఆర్థిక విశ్లేషకులు స్థానిక నాయకులు విమర్శిస్తున్నారు. ఆ కంపెనీ వల్ల లబ్ది పొందే వారి స్వలాభాల కోసం ఇలా మాట్లాడుతున్నారని పలువురు ఆరోపించారు అదేవిధంగా ఎక్స్పోర్ట్ కంపెనీలో ఓ మేనేజర్ నవీన ఖనిజాన్ని ఉత్పత్తి చేసి ఆ కంపెనీలో లోలోపల కట్టప్ప లాగా ఎదుగుతూ ఆర్థికంగా ఎక్స్పోర్ట్ కంపెనీ వెనుక పరిశీలకులుగా ఉండి కోట్లాది రూపాయలు వెనకేసుకున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు కొంతమంది వద్ద కొన్ని పనులు చేయిస్తూ కొన్ని కంపెనీల వద్ద కమిషన్ల దందా కూడా నడుపుతున్నట్లు విశ్వసినీ సమాచారం ఏది ఏమైనా మంగంపేటలో పి వి సి కంపెనీ అలాగే కొన్ని కంపెనీలలో నేటికీ ముగ్గ రాయి ఖనిజం టన్నులు టన్నులుగా నిలువు ఉండడంపై సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు ముగ్గురాయి కొంతమందికే. సింహభాగం ముగ్గురాయి ఖనిజం సరఫరా అవుతుందని మరికొన్ని కంపెనీలకు ఖనిజం దక్కక మిల్లులు ఆడక కొంతమంది అప్పుల బాధతో ముగ్గురాయి సరఫరా లేక దాదాపు 150 పల్వరేజింగ్ మిల్లులు మూతపడ్డాయని. చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ఎక్స్పోర్ట్ కంపెనీనే అందలమెక్కిస్తూ అధిక లాభాలు బాటలో నడిచేందుకు ముగ్గురాయి ఖనిజాన్ని మొత్తం పైన 60 శాతం ముగ్గురాయిని ఆ కంపెనీకే పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు నాయకులు పునరాలోచించి మంగంపేటలో ముగ్గురాయిని నమ్ముకునిజీవిస్తున్న యజమానులు కూడా సహాయ సహకారాలు అందించి. సమానంగా ముగ్గురాయిని పంపిణీ చేయాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

# కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను సకాలంలో అప్‌డేట్ చేయాలి

**జనగణన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి**

**ప్రజా సంతృప్తి స్థాయిని మరింత పెంచాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా అభివృద్ధి సూచికలను మెరుగుపరచడంలో భాగంగా ప్రతి శాఖ తమకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ వివరాలను సకాలంలో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రాము నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల పనితీరును అంచనా వేసే కీలక సూచికలైనకే పి ఐ ల వివరాలను ఈ నెల 5వ తేదీలోగా తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ, ఆర్థికాభివృద్ధి సూచికల్లో మరింత పురోగతి సాధించేందుకు వ్యవసాయ, పరిశ్రమలు, పశు సంవర్థక శాఖలు పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సంబంధిత వివరాలను జిల్లా స్థాయి అధికారులు స్వయంగా పరిశీలించి అప్‌లోడ్ చేయాలని, క్రింది స్థాయి సిబ్బందిపై పూర్తిగా ఆధారపడకూడదని స్పష్టం చేశారు.

**జనగణన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి**

జనగణన పనులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న 2026 జనగణన గణాంకాల ప్రకారం, 2011 జనాభా లెక్కలతో పోలిస్తే జిల్లాలోని 215 గ్రామాల్లో తక్కువ జనాభా నమోదైనట్లు వెల్లడించారు. ముఖ్యంగా దొర్నిపాడు, ఉయ్యాలవాడ, గోస్పాడు, బండి ఆత్మకూరు, పగిడ్యాల, నందికొట్కూరు, మిడ్తూరు, జూపాడుబంగ్లా, బేతంచర్ల, పాణ్యం, డోన్, సంజామల, కోవెలకుంట్ల, రుద్రవరం మండలాలతో పాటు బనగానపల్లె మండలంలో కూడా జనాభా నమోదు శాతం తక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ అంశంపై పునఃపరిశీలన చేపట్టేందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు వెల్లడించారు.

**ప్రజా సంతృప్తి స్థాయిని పెంచాలి**

ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల ప్రజల్లో మరింత సానుకూల దృక్పథం ఏర్పడేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో 71.20 శాతంగా ఉన్న జిల్లా పాజిటివ్ పర్సెప్షన్... ప్రస్తుతం 69.52 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తక్కువ పురోగతి నమోదు చేసిన శాఖలు, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని మరింత పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 89 శాతం పురోగతి నమోదైందని, దానిని 90 శాతానికి పైగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 8 వేల మంది చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు కాగా, ఇంకా మిగిలిన వెయ్యి మంది చిన్నారులను కూడా కేంద్రాల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మన మిత్ర సేవలను ప్రజలకు చేరువ చేయాలి.ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించాలనే లక్ష్యంతో "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఈ వేదిక ద్వారా 1,058 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు తమ మొబైల్ ఫోన్ ద్వారానే ప్రభుత్వ సేవలను పొందే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

# జలధార - జలహారతి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ అవసరం**

**అక్షరాస్యత కార్యక్రమంలో నమోదును పెంచాలి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో అమలవుతున్న జలధార–జలహారతి కార్యక్రమాల పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా, జలవనరుల శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార–జలహారతి కార్యక్రమం కింద మంజూరైన ప్రతి పనిని ప్రణాళికాబద్ధంగా చేపట్టి వేగంగా పూర్తి చేయాలన్నారు. పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎంపీడీవోలు తప్పనిసరిగా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 2,176 పనులు మంజూరుకాగా, వాటిలో 177 పనులు పూర్తయ్యాయని తెలిపారు. అయితే, మంజూరైన పనులతో పోల్చితే గ్రౌండింగ్ పనుల సంఖ్యలో 60 పనుల వరకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, మంజూరైన పనుల సంఖ్యకు సమానంగా తీసుకురావాలని ఆదేశించారు. అలాగే గ్రౌండింగ్ పూర్తైన పనులను త్వరితగతిన పూర్తి చేసి, పనుల అమలు మరియు పూర్తి స్థాయిల మధ్య సమతుల్యత సాధించాలని సూచించారు.

**అక్షరాస్యం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి**

జిల్లాలోని పలు మండలాల్లో అక్షరాస్యం కార్యక్రమం పురోగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్యక్రమానికి సంబంధించిన నమోదు ప్రక్రియ మందగమనంలో ఉందని పేర్కొన్నారు. అక్షరాస్యత లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు కార్యక్రమ అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, భూగర్భజల శాఖ డీడీ రఘురామ్, జలవనరుల శాఖ ఎస్ఈ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చొరవతో సాకారమైన వైద్య సహాయం

## బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ.22 లక్షల డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్

**నంద్యాల బ్యూరో, జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్)** చాగలమర్రి మండలానికి చెందిన లక్ష్మి ధన్సిక అనే చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (స్టెమ్ సెల్ థెరపీ) చికిత్సకు రాష్ట్ర ప్రభుత్వం డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్, సీఈఓ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పీజీఆర్ఎస్ హాలులో చిన్నారి చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.22 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాన్ని కలెక్టర్ చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. చిన్నారి లక్ష్మి ధన్సికకు అత్యవసరంగా బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాల్సి ఉండగా, ఇందుకు సుమారు రూ.30 లక్షల వరకు వ్యయం అవుతుందని, అంతటి భారీ ఖర్చును భరించే ఆర్థిక స్థోమత తమకు లేదని చిన్నారి తల్లిదండ్రులు గతంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ వినతిపై వెంటనే స్పందించిన



జిల్లా కలెక్టర్, చిన్నారి ఆరోగ్య పరిస్థితి మరియు కుటుంబ ఆర్థిక పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి, చిన్నారి చికిత్స కోసం రూ.22 లక్షల వరకు డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందే ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. చిన్నారి ఆరోగ్యంగా కోలుకుని మంచి భవిష్యత్తుతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే, శస్త్ర చికిత్సలో భాగంగా అవసరమయ్యే బోన్ మ్యారో కణాలను చిన్నారి తండ్రి నుంచి సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు తమ కూతురి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి, తమ సమస్యను వెంటనే గుర్తించి సహకరించిన జిల్లా కలెక్టర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ సహాయం బాధిత కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని, ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఇది మరో నిదర్శనమని పేర్కొన్నారు.

# వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే: బీసీ జనార్దన్ రెడ్డి

**నంద్యాల బ్యూరో, జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందని ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి, శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని, కూటమి కార్యకర్తలు వైసీపీ ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లా ముదిగేడులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహంపై దాడి చేసింది వైసీపీ కార్యకర్త జంబులయ్యేనని మంత్రి స్పష్టం చేశారు. తాము వైసీపీ మద్దతుదారులమంటూ అతని భార్య వీడియో విడుదల చేసిందని, స్థానిక వైసీపీ కార్పొరేటర్ శేషయ్యే తమకు ఉద్యోగం ఇప్పించారని ఆమె స్వయంగా అంగీకరించిందని తెలిపారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఈ కుట్రలో తెలుగుదేశం పార్టీని ఇరికించేందుకు వైసీపీ ప్రయత్నించిందని ఆయన మండిపడ్డారు. 1995లో చంద్రబాబు సీఎం అయినప్పటి నుంచే ఫ్యాక్షనిజంపై ఉక్కుపాదం మోపారని ఆయన గుర్తుచేశారు. గత ఎన్నికల్లో 151 సీట్ల నుంచి కేవలం 11 సీట్లకు పడిపోయిన ఆ గొడ్డలి పార్టీ నాయకులకు తమ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎండగట్టారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com